www.prajavinikidi.com RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

సంపుటి - 4 సంచిక -111 బుధవారం 5 ఆగస్టు 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# పరీక్షల నిర్వహణపై ప్రత్యేక నిఘా

పారదర్శకంగా పోలీస్ ఉద్యోగ నియామకాలు -అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం


**-హైదరాబాద్ఆగస్టు 4,(ప్రజావినికిడి):**
పోలీస్ ఉద్యోగ నియామకాల భర్తీ ప్రక్రియలో ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. 7,437 పోస్టుల భర్తీ ప్రక్రియకు ఎలాగైనా భంగం కలిగించాలని కొన్ని రాజకీయ పార్టీలతో పాటు ఇతర శక్తులు ప్రయత్నిస్తున్నట్లు నిఘా వర్గాలు సీఎం దృష్టికి తీసుకెళ్లాయి. ఈ నేపథ్యంలో డీజీపీ సీవీ ఆనంద్ తో పాటు ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. నియమ, నిబంధనలనుసరించి ఎలాంటి లోపాలకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. ప్రశ్నపత్రాల తయారీ, ముద్రణ, రవాణాతో పాటు అన్ని ప్రక్రియల్లో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని డీజీపీని ఆదేశించారు. కోచింగ్ సెంటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షల నిర్వహణపై సోషల్ మీడియా, ఇతర మాధ్యమాల్లో ఎలాంటి దుష్ప్రచారం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగం ఇప్పిస్తామని మోసం చేసే దళారులు, నకిలీ వెబ్ సైట్లు, సోషల్ మీడియా అకౌంట్లపై సైబర్ క్రైమ్ విభాగంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షల నిర్వహణ పూర్తయ్యే వరకు సైబర్ సెక్యూరిటీ, ఇంటలీజెన్స్ విభాగం పూర్తి అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. సమావేశంలో సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, డీజీపీ సీవీ ఆనంద్,



హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శిఖా గోయల్, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మెన్ వివి.శ్రీనివాస రావు, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర అభివృద్ధికి విద్యనే కీలకం

విసిల సమావేశంలో గవర్నర్ శివప్రతాప్ శుక్లా



**హైదరాబాద్ఆగస్టు 4,(ప్రజావినికిడి):**
సమగ్ర అభివృద్ధికి విద్యనే కీలకమని రాష్ట్ర గవర్నర్, తెలంగాణ యూనివర్సిటీల చాన్సలర్ శివ్ ప్రతాప్ శుక్లా అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని రాజభవన్‌లో రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల వీసీలతో గవర్నర్ ' అకాడమిక్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సమావేశం, నషా ముక్తే యువ వికసిత్ భారత్, మై భారత్ పోర్టల్, రెడ్ సోసైటీ తదితర అంశాల్లో విద్యార్థుల భాగస్వామ్యం, పేర్ల నమోదుపై నిర్వహించిన సమావేశంలో ఉన్నత విద్యను సమీక్ష చేసి మాట్లాడారు. యూనివర్సిటీలు కేవలం తరగతి గదులకే పరిమితం కాకుండా గ్రామీణ, వెనుకబడిన వర్గాలకు తమ సేవలను విస్తరించాలని సూచించారు. దేశంలో ఉన్న మానవ వనరుల ప్రయోజనాలను **మిగతా 2లో...**

## ఉదయనిధి స్టాలిన్ అరెస్ట్ బెయిల్

త్రిషపై వివాదాస్పద వ్యాఖ్యల దుమారం..



ఉదయనిధి స్టాలిన్‌పై ఆరు సెక్షన్ల కింద కేసు నమోదు

ముందస్తు బెయిల్ కోరుతూ హైకోర్టుకు వెళ్లిన డీఎంకే నేత

విచారణకు వచ్చే లోపే అరెస్ట్ చేసిన పోలీసులు

ఉదయనిధి వ్యాఖ్యలపై టీవీకే, బీజేపీ తీవ్ర విమర్శలు.

త్రిషకు క్షమాపణ చెప్పాలని డిమాండ్

వివాదం రాజకీయ ప్రేరేపితమని డీఎంకే వాదన

**చెన్నై ఆగస్టు 4,(ప్రజావినికిడి):**
తమిళనాడు రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ ఓ కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని సృష్టిస్తున్నాయి. ఈ విషయంలో పోలీసులు ఇప్పటికే ఆయన్ను అరెస్ట్ చేశారు. చెన్నైలో ఆయన నివాసానికి పెద్ద ఎత్తున చేరుకున్న డీఎంకే కార్యకర్తలు పోలీసు వాహనాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆరు సెక్షన్ల కింద కేసు నమోదైనట్లు సమాచారం. మరోవైపు అరెస్టు నుంచి రక్షణ కోరుతూ మద్రాస్ హైకోర్టులో ఉదయనిధి ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. అది విచారణకు వచ్చేలోపే ఆయన్ను అరెస్ట్ చేయడం గమనార్హం.**మిగతా 2లో...**

## మెగా డీఎస్సీ-2025 పిటిషన్ పై విచారణ మూడు వారాలకు వాయిదా

మెగా డీఎస్సీ-2025పై సీబీఐ విచారణ కోరుతూ హైకోర్టులో పిల్

క్రీడా కోటా నిబంధనలు మార్చి కొందరికి లబ్ధి చేకూర్చారని ఆరోపణ

అనర్హమైన స్పోర్ట్స్ సర్టిఫికెట్లతో నియామకాలు జరిగాయన్న పిటిషనర్

**అమరావతి ఆగస్టు 4,(ప్రజావినికిడి):**
ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ నియామకాల కోసం చేపట్టిన మెగా డీఎస్సీ-2025 ప్రక్రియలో భారీగా అక్రమాలు జరిగాయని, దీనిపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)తో దర్యాప్తు జరిపించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై హైకోర్టు **మిగతా 2లో...**






## పోటెత్తుతున్న వరద..

వేగంగా నిండుతున్న శ్రీశైలం డ్యామ్

ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణమ్మకు పోటెత్తుతున్న వరద

నాగార్జునసాగర్ ఇన్‌ఫ్లో 900 క్యూసెక్కులు

## గుజరాత్‌లో చండీపుర వైరస్‌తో 22 మంది మృతి..

15 ఏళ్లలోపు పిల్లలకు ఎక్కువ ప్రమాదం

జ్వరం తర్వాత మెదడుపై దాడి చేసే అవకాశం

టీకా, ప్రత్యేక మందు ప్రస్తుతం లేవు

లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి వెళ్లాలి

కీటకాల నుంచి రక్షణే ప్రధాన నివారణ




## పెద్ద ఎత్తున కల్తీ మసాలాల తయారీ

25 టన్నుల కల్తీ మసాలా దినుసులు స్వాధీనం

13 మసాలా వ్యాపార సంస్థల్లో సోదాలు

కల్తీ మసాలాలలో క్యాన్సర్ వంటి ప్రమాదాలు

కల్తీలపై సిట్ ద్వారా దర్యాప్తు చేపడతాం

ఇప్పటికే ముగ్గురు నిందితుల అరెస్టు

నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ వెల్లడి




**హైదరాబాద్,ఆగస్టు 4,(ప్రజావినికిడి):**
ఆహార కల్తీకి పాల్పడుతున్న వారిపై ఉక్కుపాదం మోపుతున్న హెచ్-ఫాస్ట్ అధికారులు భారీ ఆపరేషన్ నిర్వహించి పెద్ద ఎత్తున మసాలా దినుసులు స్వాధీనం చేసుకున్నారు. నగరంలో పలు చోట్ల తనిఖీలు చేపట్టి 25 టన్నుల కల్తీ మసాలా దినుసులు స్వాధీనం చేసుకున్నట్టు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపారు. 13 మసాలా వ్యాపార సంస్థల్లో సోదాలు నిర్వహించి.. 25.3 టన్నుల కల్తీ మసాలా దినుసులు, 89.15 టన్నుల ముడిపదార్థాలను స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు.**మిగతా 2లో...**

## జనన మరణాల నమోదుకు కొత్త రూల్స్..

పార్లమెంట్‌లో బిల్లుకు ఆమోదం!

ఆలస్యంగా చేసే రిజిస్ట్రేషన్లకు కఠినమైన నిబంధనలు

రెండేళ్లు దాటితే జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఉత్తర్వులు అవసరం

దేశంలో 99 శాతానికి పైగా పెరిగిన జనన, మరణాల నమోదు

గుర్తింపు మోసాలను అరికట్టడమే లక్ష్యమని తెలిపిన కేంద్రం



**ఢిల్లీ ఆగస్టు 4,(ప్రజావినికిడి):**
దేశంలో జనన మరణాల నమోదు ప్రక్రియను మరింత పటిష్ఠం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కీలక బిల్లుకు పార్లమెంట్ ఆమోద ముద్ర వేసింది. జనన మరణాల నమోదు (సవరణ) బిల్లు-2026కు మంగళవారం రాజ్యసభ ఆమోదం తెలిపింది.**మిగతా 2లో...**

## ప్రభుత్వ కార్యాలయాలకు టీ-ఫైబర్ ద్వారా ఇంటర్నెట్

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశం

**హైదరాబాద్,ఆగస్టు 4,(ప్రజావినికిడి):**
తెలంగాణలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సెప్టెంబర్ 1 నుంచి టీ-ఫైబర్ ద్వారానే ఇంటర్నెట్ సేవలు అందించాలని అధికారులను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో టీ-ఫైబర్ సేవల విస్తరణపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్ణీత గడువులోగా రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి టీ-÷బైర్ కనెక్టివిటీ కల్పించాలని స్పష్టం చేశారు.**మిగతా 2లో...**



## అగమ్య గోచరంగా ప్రభుత్వాసుపత్రులు

ప్రత్యేక వైద్యసేవలు అందక ప్రజల ఇక్కట్లు

కమిషనర్ లేక గాలిలో దీపంలా వైద్యవిధాన పరిషత్

సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు

**హైదరాబాద్,ఆగస్టు 4,(ప్రజావినికిడి):**తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వాస్పత్రుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు అవసరమైన గైనకాలజీ, ఆర్థోపెడిక్, యూరాలజీ, పీడియాట్రిక్ తదితర ప్రత్యేక వైద్య సేవలను అందించే తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిస్థితి కమిషనర్ లేక **మిగతా 2లో...**



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# మెగా డీఎస్సీ-2025 పిటిషన్ పై విచారణ మూడు వారాలకు వాయిదా

**మొదటిపేజీ తరువాయి**

మంగళవారం విచారణ చేపట్టింది. ఈ నియామక ప్రక్రియలో జరిగిన అవకతవకలు కేవలం కొన్ని పొరపాట్లు కావని, ఇది వ్యవస్థీకృత వైఫల్యమని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు.

పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది, రాష్ట్ర మాజీ అడ్వొకేట్ జనరల్ ఎస్. శ్రీరామ్ సుబ్రహ్మణ్యం వాదనలు వినిపించారు. డీఎస్సీ నోటిఫికేషన్‌కు కొద్ది రోజుల ముందు ప్రభుత్వం క్రీడా కోటా విధానంలో కీలక మార్పులు చేసిందని శ్రీరామ్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. క్రీడా కోటా రిజర్వేషన్లను 2 శాతం నుంచి 3 శాతానికి పెంచారని, ప్రవేశ పరీక్షలో అర్హత సాధించాలన్న నిబంధనను కూడా తొలగించారని తెలిపారు. ఈ మార్పుల ద్వారా ముందుగా నిర్ణయించుకున్న కొందరు అభ్యర్థులకు మాత్రమే ప్రయోజనం చేకూర్చేలా పారదర్శకత లేకుండా వ్యవహరించారని ఆయన ఆరోపించారు.అర్హత లేని స్పోర్ట్స్ సర్టిఫికెట్ల ఆధారంగా పలువురు అభ్యర్థులు నియామకాలు పొందారని, దీనికి సంబంధించిన కొన్ని నమూనా సర్టిఫికెట్లను ఆయన కోర్టు ముందు ఉంచారు. గుర్తింపు పొందిన రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు బదులుగా, కేవలం స్థానిక పోటీల్లో పాల్గొన్న సర్టిఫికెట్లను ఉపయోగించారని వాదించారు. ప్రజల నుంచి తీవ్ర విమర్శలు రావడంతో ప్రభుత్వం క్రీడా కోటాకు సంబంధించిన జీవోలను వెనక్కి తీసుకుందని, ఈ చర్యే విధానపరమైన మార్పులపై తీవ్ర అనుమానాలకు తావిస్తోందని, కాబట్టి స్వతంత్ర దర్యాప్తు అవసరమని ఆయన పేర్కొన్నారు.సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ద్వారా తాము చాలా సమాచారాన్ని సేకరించామని, ప్రభుత్వం పూర్తి మెరిట్ జాబితాను ప్రచురించనందున కొన్ని ఉదాహరణలను మాత్రమే కోర్టు ముందు ఉంచగలిగామని వివరించారు. ప్రభుత్వ చర్యలకు, బెదిరింపులకు భయపడి చాలా మంది బాధితులు కోర్టును ఆశ్రయించడం లేదని కూడా ఆయన తెలిపారు. ఈ అంశం వేలాది మంది ఉపాధ్యాయ అభ్యర్థుల భవిష్యత్తుకు సంబంధించినది కాబట్టి, వ్యవస్థీకృత లోపాలను సరిదిద్దడానికి ప్రజా ప్రయోజన వ్యాజ్యం ద్వారానే దర్యాప్తు కోరుతున్నామని స్పష్టం చేశారు.వాదనలు విన్న హైకోర్టు, తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది.

# సమగ్ర అభివృద్ధికి విద్యనే కీలకం

**మొదటిపేజీ తరువాయి**

పూర్తిస్థాయిలో అందుకోవాలంటే యువతకు విజ్ఞానంతో పాటు జీవన నైపుణ్యాలు, నైతిక విలువలను అందించాల్సిన అవసరం ఉందన్నారు. దీనిలో భాగంగా ఎంజీయూ వీసీతోపాటు పలువురు వీసీలు మొదటి తరం విద్యార్థులలో ఆరోగ్య అవగాహన, హెచ్ఐవీ నివారణ, రక్తదానం, జీవన నైపుణ్యాల పెంపొందించడంలో రెడ్ రిబ్బన్ క్లబ్ లు కీలక పాత్ర పోషిస్తున్నాయ ప్రస్తావించారు. దీనిలో భాగంగా సమాజ శ్రేయస్సు కోసం ప్రత్యేక ఏఎస్ఆర్ కార్యాచరణ

ప్రణాళికలను సిద్ధం చేయాలని ప్రభుత్వం, పౌర సమాజంతో సంబంధాలను మరింత బలోపేతం చేస్తూ రాజ్ భవన్ తో సమన్వయంతో ముందుకు సాగాలని సమావేశంలో వీసీలు నిర్ణయించారు. ÷ూష్ట్రంలో అన్ని యూనివర్సిటీల వీసీలతో నిర్వహించిన సమావేశంలో మహాత్మాగాంధీ యూనివర్సిటీలో విద్యార్థులకు అందిస్తున్న నాణ్యమైన విద్య, మౌలిక వసతులు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ఇతర అంశాలను వీసీ ప్రొ.ఖాజా అల్తాఫ్ హుస్సేన్ వివరించారు. దీనిలో భాగంగా ఉన్నత విద్యా రంగానికి విశేష సేవలు అందిస్తున్న సీనియర్ వైస్ చాన్సలర్లలో మహాత్మాగాంధీ యూనివర్సిటీ వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్‌కు గవర్నర్ పుష్పగుచ్ఛాలు అందచేసి ఘనంగా సన్మానించి అభినందించారు.

# పోటెత్తుతున్న వరద..

**ఆగస్టు04 (రిపబ్లిక్ న్యూస్)**

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో శ్రీశైలం జలాశయానికి కృష్ణా నది వరద ప్రవాహం పోటెత్తుతోంది. ఐదు రోజుల క్రితం ప్రవాహం ప్రారంభమైన సమయంలో 820 అడుగులుగా ఉన్న నీటిమట్టం, నిన్న సాయంత్రానికి 855.10 అడుగులకు చేరింది. ప్రస్తుతం డ్యామ్‌లో 92.048 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, ఈ సాయంత్రానికి ఈ నిల్వలు 100 టీఎంసీల మార్కును దాటుతాయని ప్రాజెక్టు అధికారులు అంచనా వేస్తున్నారు.శ్రీశైలం జలాశయం: జూరాల నుంచి సోమవారం 2.21 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయగా, రాత్రి సమయానికి శ్రీశైలానికి 1.55 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. రోజుకు లక్ష క్యూసెక్కులకు పైగా వచ్చే ఈ వరద ఉద్ధృతి మరో నాలుగైదు రోజులు కొనసాగవచ్చని శ్రీశైలం డ్యామ్ సీఈ కబీర్ బాషా తెలిపారు.ఎగువ కర్ణాటక ప్రాజెక్టులు: ఆలమట్టి డ్యామ్‌లోకి 1,25,855 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, దిగువకు 1.50 లక్షల క్యూసెక్కులను వదులుతున్నారు. నారాయణపూర్ ప్రాజెక్టులోకి 1,28,954 క్యూసెక్కులు వస్తుండగా, 1,40,880 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.జూరాల ... తుంగభద్ర: నారాయణపూర్ నుంచి వస్తున్న నీటికి భీమా నది వరద జలాలు తోడవడంతో జూరాలకు ఏకంగా 1.92 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. వచ్చిన వరదను దృష్టిలో ఉంచుకొని జూరాల నుంచి 2,21,765 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. తుంగభద్ర డ్యామ్‌లోకి 57,785 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది.నాగార్జునసాగర్: నాగార్జునసాగర్‌లో ప్రస్తుతం 136 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, ఎగువ నుంచి 900 క్యూసెక్కులు వస్తున్నాయి. పులిచింతలలో 28.91 టీఎంసీల నీటినిల్వ ఉంది. ప్రకాశం బ్యారేజీలోకి 6,958 క్యూసెక్కులు చేరుతుండగా, 6,499 క్యూసెక్కులను సముద్రంలోకి విడుదల చేస్తున్నారు.

# తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**'అమరజీవి జలధార' గోదావరి జిల్లాల తాగునీటి సమస్యకు పరిష్కారం: పవన్ కల్యాణ్**

**జల్ జీవన్ మిషన్ కింద అమలవుతున్న 'అమరజీవి జలధార' ప్రాజెక్టు**

**తీరప్రాంతాల్లోని 33 లక్షల మందికి సురక్షిత మంచినీటిని అందించడమే లక్ష్యం**

**నిర్దేశిత వ్యవధిలోనే నిర్మాణాలను పూర్తి చేయాలన్న పవన్**

**అమరావతిఆగస్టు 4,(ప్రజావినికిడి):**

జల్ జీవన్ మిషన్ కింద చేపడుతున్న 'అమరజీవి జలధార' ప్రాజెక్టు ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతుందని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మంగళగిరిలోని తన క్యాంప్ కార్యాలయంలో ఈ ప్రాజెక్టు

పనుల పురోగతిపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.

తీరప్రాంతాల్లోని దాదాపు 33 లక్షల మంది ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును రూపొందించినట్లు పవన్ వివరించారు. నిర్మాణ పనుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యత విషయంలో రాజీ పడకూడదని అధికారులకు స్పష్టం చేశారు. నిర్దేశిత వ్యవధిలోనే కీలక నిర్మాణాలను పూర్తి చేసి, ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. తీరప్రాంత ప్రజల తాగునీటి భద్రతను నిర్ధారించడంలో జల్ జీవన్ మిషన్ కీలక పాత్ర పోషిస్తోందని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం కొనియాడారు.

# జనన మరణాల నమోదుకు కొత్త రూల్స్..

**మొదటిపేజీ తరువాయి**

లోక్‌సభలో ఇదివరకే ఆమోదం పొందిన ఈ బిల్లు, త్వరలోనే చట్టరూపం దాల్చనుంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు.తాజా సవరణల ప్రకారం, జనన లేదా మరణ ధ్రువీకరణ పత్రాలను ఆలస్యంగా నమోదు చేయాలంటే కఠిన నిబంధనలు వర్తిస్తాయి. ఘటన (పుట్టిన లేదా మరణించిన) జరిగిన ఏడాది తర్వాత (రెండేళ్ల లోపు) నమోదు చేయాల్సి వస్తే జిల్లా మేజిస్ట్రేట్ లేదా సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్ నుంచి ముందస్తు అనుమతి పొందడం తప్పనిసరి. ఒకవేళ రెండేళ్లు దాటిన పక్షంలో, ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఉత్తర్వులు ఉంటేనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుంది.ఈ సందర్భంగా మంత్రి నిత్యానంద రాయ్ మాట్లాడుతూ, జనన మరణాలను నిర్ణీత సమయంలోగా నమోదు చేయడాన్ని ప్రోత్సహించడంతో పాటు, తప్పుడు సమాచారం, అవకతవకలను అరికట్టడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 3.5 లక్షల రిజిస్ట్రేషన్ యూనిట్లు అందుబాటులో ఉన్నాయని, 2014లో 86.6 శాతంగా ఉన్న జననాల నమోదు 2024 నాటికి 99 శాతానికి పైగా చేరిందని ఆయన వివరించారు. అదేవిధంగా మరణాల నమోదు 72.5 శాతం నుంచి 99.4 శాతానికి పెరిగిందని మంత్రి వెల్లడించారు.బిల్లుపై జరిగిన చర్చలో భాగంగా బీజేపీ ఎంపీ దర్శన సింగ్ మాట్లాడుతూ, ఈ కొత్త సవరణలు వ్యవస్థను మరింత సరళంగా, పారదర్శకంగా మారుస్తాయని కొనియాడారు. అయితే, రెండేళ్ల తర్వాత జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌ను ఆశ్రయించాలనే నిబంధనపై బీజేడీ ఎంపీ డాక్టర్ సంతృప్త్ మిశ్రా కొంత ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఇప్పటికే పనిభారంతో ఉన్న న్యాయస్థానాలపై మరింత ఒత్తిడి పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. వైసీపీ, కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, బీఆర్ఎస్, అన్నాడీఎంకే సహా పలు పార్టీల సభ్యులు ఈ బిల్లుకు మద్దతు తెలిపారు.

# ప్రభుత్వ కార్యాలయాలకు టీ-ఫైబర్ ద్వారా ఇంటర్నెట్

**మొదటిపేజీ తరువాయి**

సెప్టెంబర్ 1 తర్వాత ఏ ప్రభుత్వ శాఖ కూడా ప్రైవేట్ ఇంటర్నెట్ సేవలను వినియోగిస్తూ బిల్లులు చెల్లించవద్దని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ నిధుల ఆదాతో పాటు ఏకీకృత డిజిటల్ నెట్‌వర్క్ ఏర్పాటు లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ విభాగాలు వినియోగిస్తున్న టీ-స్వాన్ నెట్‌వర్క్‌ను వచ్చే నెల రోజుల్లో పూర్తిగా టీ-÷బైర్‌కు బదిలీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన గడువు విధించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపుదిద్దుకుంటున్న ఫ్యూచర్ సిటీకి అత్యాధునిక టీ-÷బైర్ కనెక్టివిటీ కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని శ్రీధర్ బాబు ఆదేశించారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'ఇంటింటికీ ఇంటర్నెట్' కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి గ్రామీణ ప్రాంతాల వరకు నాణ్యమైన బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గడువులోగా లక్ష్యాలను పూర్తి చేసి తెలంగాణను దేశంలోనే అత్యుత్తమ డిజిటల్ కనెక్టివిటీ కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నారు. ఇందుకు అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.

# ఉదయనిధి స్టాలిన్ అరెస్ట్ బెయిల్

**మొదటిపేజీ తరువాయి**

కావేరి జలాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఉదయనిధి నిన్న ప్రసంగించారు. ఆ సమయంలో సభలో ఉన్న ఓ వ్యక్తి నటి త్రిష పేరు ప్రస్తావించగా, దానికి ఉదయనిధి చేసిన వ్యాఖ్యలు ద్వంద్వార్థంతో ఉన్నాయని విమర్శలు వచ్చాయి. మహిళలను అవమానించేలా ఆ వ్యాఖ్యలు ఉన్నాయని ప్రత్యర్థి పార్టీలు ఆరోపించాయి.అధికార టీవీకే పార్టీ నేత ఆధవ్ అర్జున్ ఉదయనిధిపై తీవ్ర విమర్శలు చేశారు. మహిళల పట్ల అవమానకరంగా మాట్లాడారని ఆరోపించారు. రాజకీయాల స్థాయిని దిగజార్చేలా వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. టీవీకే అధికార ప్రతినిధి ఫెలిక్స్ జెరాల్డ్ కూడా స్పందించారు. అదే వ్యాఖ్యలను తన కుటుంబ సభ్యుల ముందు చెబుతారా? అని ప్రశ్నించారు.బీజేపీ కూడా ఈ వ్యాఖ్యలను ఖండించింది. ఉదయనిధిని వెంటనే అరెస్టు చేయాలని తమిళనాడు బీజేపీ ప్రధాన అధికార ప్రతినిధి నారాయణన్ తిరుపతి డిమాండ్ చేశారు. రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు కె. అన్నామలై కూడా విమర్శలు గుప్పించారు. నటి త్రిషకు బహిరంగ క్షమాపణ చెప్పాలని బీజేపీ ఉపాధ్యక్షురాలు ఖుష్బూ సుందర్ డిమాండ్ చేశారు. అయితే ఈ వివాదాన్ని డీఎంకే కొట్టిపారేసింది. కావేరి జలాల సమస్య, డెల్టా రైతుల ఇబ్బందుల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే ఈ అంశాన్ని పెద్దది చేస్తున్నారని మాజీ మంత్రి టీ. మనో తంగరాజ్ ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలపై ఉదయనిధి ప్రశ్నించకుండా అడ్డుకునేందుకే ఈ ప్రచారం జరుగుతోందని అన్నారు.

## ఉదయనిధికి హైకోర్టులో ఊరట.. బెయిల్ మంజూరు


తమిళనాడు ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్‌కు మద్రాస్ హైకోర్టులో ఊరట లభించింది. ఆయనకు న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. ఈరోజే విడుదల చేయాలని పోలీసులను ఆదేశించింది. అలాగే విచారణకు పూర్తిగా సహకరించాలని ఉదయనిధికి సూచించింది.

ఈ నేపథ్యంలో బెయిల్ కోసం ఆయన హైకోర్టును ఆశ్రయించారు.ఉదయనిధిని రిమాండ్‌కు పంపే ఆలోచన తమకు లేదని తమిళనాడు పోలీసులు స్పష్టం చేశారు. ఎఫ్ఐఆర్ నమోదైన నేపథ్యంలో మాత్రమే ఆయన్ను విచారిస్తున్నామని తెలిపారు. విచారణ పూర్తైన వెంటనే విడుదల చేస్తామని కూడా వెల్లడించారు.

# గుజరాత్‌లో చండీపుర వైరస్‌తో 22 మంది మృతి..

**ఆగస్టు 4,(ప్రజావినికిడి):**

గుజరాత్‌లో చండీపుర వైరస్ మరోసారి కలకలం రేపుతోంది. ఈ వైరస్ కారణంగా ఇప్పటివరకు 22 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. మరో 35 మందికి వైరస్ సోకినట్లు నిర్ధారణ అయింది. సాధారణ జ్వరంలా మొదలయ్యే ఈ ఇన్‌ఫెక్షన్ కొన్ని గంటల్లోనే మెదడుపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉండటంతో వైద్యులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అసలు చండీపుర వైరస్ అంటే ఏంటి? ఇది ఎలా వ్యాపిస్తుంది? లక్షణాలు ఏంటి? చికిత్స ఉందా? తెలుసుకుందాం..



### ఏంటీ వైరస్?

రాబ్డోవిరిడే కుటుంబానికి చెందినదే ఈ చండీపుర వైరస్ (సీహెచ్‌పీవీ). దీన్ని తొలిసారి 1965లో భారత్‌లో గుర్తించారు. వర్షాకాలంలో ఎక్కువగా కనిపించే శాండ్‌ఫ్లై (ఇసుక ఈగ) వల్ల ఇది వ్యాపిస్తుంది. మనుషుల నుంచి మనుషులకు ఈ వైరస్ సోకినట్లు ఇప్పటివరకు ఆధారాలు లేవు.

### ఎవరికి ఎక్కువ ప్రమాదం?

ఈ వైరస్ ఎక్కువగా 15 ఏళ్లలోపు చిన్నారులపై ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, శాండ్‌ఫ్లైలు ఎక్కువగా ఉండే చోట్ల ప్రమాదం అధికంగా ఉంటుంది. వర్షాకాలంలో ఈగల సంఖ్య పెరగడంతో వైరస్ వ్యాప్తి కూడా ఎక్కువగా కనిపిస్తుంది.

### మొదట కనిపించే లక్షణాలు ఏవి?

ప్రారంభంలో ఈ వైరస్‌ను గుర్తించడం కాస్త కష్టం. ఎందుకంటే మొదట సాధారణ వైరల్ జ్వరంలాగే కనిపిస్తుంది. జ్వరం, తలనొప్పి, వాంతులు, విరేచనాలు, నీరసం, ఫ్లూ లక్షణాలు ఉంటాయి. ఈ దశలో చాలామంది సాధారణ జ్వరంగా భావించే అవకాశం ఉంటుంది.

### ఎందుకు ప్రమాదకరం?

కొంతమంది చిన్నారుల్లో వైరస్ చాలా వేగంగా మెదడుపై దాడి చేస్తుంది. దీంతో మెదడు వాపు (ఎన్‌సెఫలైటిస్) వస్తుంది. ఆ తర్వాత పరిస్థితి గంటల వ్యవధిలోనే విషమించవచ్చు.

### తీవ్రమైన లక్షణాలు ఇవీ..

మూర్ఛ, స్పృహ కోల్పోవడం, కోమాలోకి వెళ్లడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందుల వంటి తీవ్రమైన లక్షణాలు కనిపిస్తాయి. కొన్ని కేసుల్లో ఆసుపత్రిలో చేరిన 48 నుంచి 72 గంటల్లోనే ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు.

### చికిత్స ఉందా?

ప్రస్తుతం చండీపుర వైరస్‌కు ప్రత్యేకంగా పనిచేసే మందు లేదు. టీకా కూడా అందుబాటులో లేదు. రోగికి కనిపించే లక్షణాలను బట్టి చికిత్స అందిస్తారు. శ్వాస, రక్తపోటు వంటి కీలక అవయవాల పనితీరును నిలకడగా ఉంచే ప్రయత్నం చేస్తారు. అందుకే లక్షణాలు కనిపించగానే ఆలస్యం చేయకుండా ఆసుపత్రికి తీసుకెళ్లడం కీలకం.

### ఎలా జాగ్రత్త పడాలి?

చండీపుర వైరస్‌కు ప్రత్యేక టీకా లేకపోవడంతో నివారణే ఉత్తమ మార్గం. శాండ్‌ఫ్లై కాటుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లలకు పూర్తి చేతులు కవర్ అయ్యేలా దుస్తులు వేయాలి. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. కీటకనాశక ద్రావణాలు, దోమతెరలు ఉపయోగించాలి. జ్వరం, వాంతులు, మూర్ఛలు కనిపిస్తే వెంటనే వైద్యుణ్ని సంప్రదించాలి.

### ఎందుకు అప్రమత్తంగా ఉండాలి?

చండీపుర వైరస్ చాలా అరుదుగా కనిపించినా, ఒకసారి సోకితే వేగంగా తీవ్ర స్థితికి చేరుకునే ప్రమాదం ఉంది. అందుకే పిల్లల్లో సాధారణ జ్వరంతో పాటు నాడీ సంబంధిత లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య పరీక్షలు చేయించాలని నిపుణులు సూచిస్తున్నారు.

# పెద్ద ఎత్తున కల్తీ మసాలాల తయారీ

**మొదటిపేజీ తరువాయి**

3 క్రిమినల్ కేసుల్లో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్టు చెప్పారు. సింథటిక్ రంగులు, క్లాత్ డైలు, టాల్కమ్ పౌడర్లు, ఇండస్ట్రియల్ కలర్స్, రైస్ బ్రాన్ అయిల్ నకిలీ మసాలాల్లో వినియోగించినట్టు గుర్తించామన్నారు. కల్తీ మసాలాల వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదముందని హెచ్చరించారు. కల్తీ ఆహార పదార్థాల కేసులపై త్వరలో ప్రత్యేక సిట్ ఏర్పాటు చేస్తామని సజ్జనార్ తెలిపారు. ఈ మేరకు

హైదరాబాద్ కల్తీ మసాలా తయారీముఠా కేసులో హైదరాబాద్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసులో సిట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ ప్రకటించారు. ప్రమాదకర రసాయనాలతో టన్నుల మసాలా దినుసులను తెలుగు రాష్ట్రాలకు ఈ ముఠా సరఫరా చేస్తోందని తెలిపారు. సిట్ ఏర్పాటు చేసి సమగ్ర దర్యాప్తు చేస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో కల్తీ మసాలాల తయారీ కేంద్రాలపై హెచ్ -ఫాస్ట్ మెరుపు దాడులు చేసిందని సీపీ పేర్కొన్నారు. 13 మసాలా వ్యాపార సంస్థల్లో తనిఖీలు నిర్వహించామని తెలిపారు. ప్రజల సమాచారం ఆధారంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని చెప్పుకొచ్చారు. 25 టన్నులకుపైగా కల్తీ మసాలాలు స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. కల్తీ మసాలాల కేసుల్లో ముగ్గురిని అరెస్ట్ చేశామని అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి, బాలాపూర్ పోలీస్ స్టేషన్లలో మూడు కేసులు నమోదు అయ్యాయని వెల్లడించారు. వాము, జీలకర్ర, లవంగం, షాజీరా, ఆవాలు సహా పలు మసాలాల్లో కల్తీ చేసినట్లు గుర్తించామని తెలిపారు. ఫ్యాబ్రిక్ డైలు, సింథటిక్ కలర్స్‌తో మసాలాలు తయారీ చేస్తున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. టాల్కమ్ పౌడర్, ఇండస్ట్రియల్ డైలు, రైస్ బ్రాన్ ఆయిల్ వినియోగిస్తున్నట్లు గుర్తించామని చెప్పారు. మసాలాలకు మెరుపు కోసం హానికర రసాయనాలను వినియోగిస్తున్నారని తెలిపారు. రంగులు వేసి నాణ్యమైన మసాలాల మాదిరిగా విక్రయిస్తున్నారని చెప్పుకొచ్చారు. 89 టన్నులకుపైగా ముడి పదార్థాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఆహార భద్రత చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కల్తీ మసాలాల నమూనాలను ల్యాబ్ పరీక్షలకు పంపామని వెల్లడించారు. కల్తీ ఆహారం వల్ల కాలేయం, మూత్రపిండాలకు ముప్పు పొంచి ఉందని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. ఈ మసాలాలతో క్యాన్సర్, అలర్జీలు, జీర్ణ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ఊ-ఈం÷ు ఏర్పడిన 140 రోజుల్లో 659 ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించామని అన్నారు. 202 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, 246 టన్నుల కల్తీ ఆహారాన్ని స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ప్రజలు

అనుమానాస్పద ఆహారంపై వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

# అగమ్య గోచరంగా ప్రభుత్వాసుపత్రులు

**మొదటిపేజీ తరువాయి**

గాలిలో దీపంలా మారడం శోచనీయమని తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా హరీశ్‌రావు పోస్టుపెట్టారు. గత రెండు నెలలుగా పూర్తిస్థాయి అధికారి లేకపోవడంతో ÷ఎఖ పరిధిలోని ఎంసీహెచ్, జిల్లా ఆస్పత్రులు, ఏరియా ఆస్పత్రులు, సీహెచ్సీ మొత్తంగా 184 ఆస్పత్రుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆస్పత్రుల పనితీరు, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, వైద్యుల హాజరు, ల్యాబ్ పరీక్షలు, మందుల లభ్యత తదితర అంశాలను పర్యవేక్షించే అధికార యంత్రాంగమే లేకుండా పోయిందని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు. దీంతో ఒకవైపు వైద్యులు, వైద్య సిబ్బంది సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మరోవైపు కాంగ్రెస్ పాలనలో ప్రజలు సరైన వైద్య సేవలు అందక అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది వేతనాలు, సర్వీస్ సమస్యలు సహా ఇతర సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ÷ఎఖని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌గా మార్చి ప్రభుత్వంలో విలీనం చేయాలని తమ హయాంలో నిర్ణయించామని ప్రస్తావించారు. దాదాపు మూడేళ్లు గడుస్తున్నా సర్వీసు నిబంధనలు రూపొందించక పోవడం, లక్ష్యం కార్యరూపం దాల్చకపోవడం దురదృష్టకరమని హరీశ్‌రావు అన్నారు. దీంతో వైద్యులు, వైద్య సిబ్బంది తీవ్ర నిరాశకు గురవుతున్నారని చెప్పుకొచ్చారు. ఇదే విషయమై ఉద్యోగులు ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా లాభం లేకుండా పోతుందని తెలిపారు. రో÷-లడెక్కి నిరసనలు తెలియచేస్తున్నా పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది సమస్యలతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్యాన్ని వీడాలని డిమాండ్ చేశారు. వెంటనే డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌కు సంబంధించి వెంటనే కమిటీ వేసి సర్వీస్ నిబంధనలు, మార్గదర్శకాలు రూపొందించాలని, తక్షణమే పూర్తిస్థాయి అధికారిని నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
బుధవారం 5 ఆగస్టు 2026

## ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్ గుప్తా ని మర్యాదపూర్వకంగా కలసిన కొత్తపేట డివిజన్‌కు నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజని రావు



**ఎల్బీనగర్,ఆగష్టు 4(ప్రజావినికిడి):** కొత్తపేట డివిజన్‌కు నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజని రావు , ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్ గుప్తా ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్ గుప్తా మాట్లాడుతూ, రాజని రావు కొత్తపేట డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచిస్తూ ఆశీస్సులు అందజేశారు. మాజీ ఎంపీ అలాగే తెలంగాణ పీసీసీ ఎల్‌బీ నగర్ ఇన్‌చార్జ్ మధు యాష్కీ గౌడ్ నాయకత్వంలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. రాజని రావు మాట్లాడుతూ, డివిజన్‌లో ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరుగా నమోదు అయ్యేలా అవగాహన కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు.అలాగే డ్రైనేజీ,విద్యుత్, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ప్రజలకు ఎదురయ్యే సమస్యలను ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్ గుప్తా,ఐటీ & పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు తో సమన్వయం చేసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.
అలాగే లయన్స్ క్లబ్ సహకారంతో ఉచిత ఆరోగ్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు,కంటి వైద్య శిబిరాలు, పర్యావరణ పరిరక్షణ,విద్యా, ఇతర సేవా కార్యక్రమాలను లయన్ డా.బి. విజయ్ రంగ ఎం.జె.ఎఫ్. రీజియన్ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.
ఈ సందర్భంగా ప్రజానివాస్ ఫేజ్1 అధ్యక్షులు రామారావు, లింగేశ్వర్, సుధాకర్ తో కలిసి ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్ గుప్తా కు అలాగే లయన్ డా.బి.విజయ్ రంగ కి బోనాల పండుగ వేడుకలకు ఆహ్వానం అందజేశారు.
కొత్తపేట డివిజన్ అభివృద్ధి కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజని రావు . ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్ గుప్తా ఆశీస్సులు అందుకున్నారు.

## సిద్దాపూర్ డంపింగ్ యార్డ్‌పై బీజేపీ ఢిల్లీ వేదికగా
## నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,బాబయ్య ల పోరాటానికి వస్తున్న ఫలితాలు

**ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వానికి జాతీయ కమిషన్ నోటీస్**

**నేడు కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన ఎంపీ డీకే అరుణ**





**షాద్‌నగర్,ఆగష్టు 4,(ప్రజావినికిడి):** సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ సమస్యపై బీజేపీ ఢిల్లీ వేదికగా చేపట్టిన పోరాటానికి క్రమంగా ఫలితాలు కనిపిస్తున్నాయి.బాధిత గ్రామాల ప్రజలకు అండగా నిలుస్తూ బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, షాద్‌నగర్ బీజేపీ ఇన్‌చార్జ్ అందె బాబయ్య లు ఇటీవల న్యూఢిల్లీలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే. అరుణను కలిసి వినతిపత్రం సమర్పించారు.సిద్దాపూర్‌లో ప్రతిపాదించిన జీహెచ్‌ఎంసీ ఘన వ్యర్థాల నిర్వహణ (డంపింగ్ యార్డ్) ప్రాజెక్టును వెంటనే నిలిపివేసి,ప్రజల ఆరోగ్యం,భూగర్భ జలాలు, వ్యవసాయం అదేవిదంగా పర్యావరణాన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని వారు కోరారు.
ఈ వినతిపై సానుకూలంగా స్పందించిన ఎంపీ డీకే అరుణ, ఇచ్చిన హామీ మేరకు నేడు కేంద్ర పర్యావరణ,అటవీ అలాగే వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌ను కలిసి సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ అంశాన్ని సమగ్రంగా వివరించి వినతిపత్రం అందజేశారు. బాధిత గ్రామాల ప్రజల ఆందోళనలు,
భూగర్భ జలాల కాలుష్యం,రైతుల జీవనోపాధిపై పడే ప్రభావం,పర్యావరణ పరిరక్షణ వంటి కీలక అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.
అలాగే తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నెం.641 ప్రకారం సిద్దాపూర్‌లోని భూమిని జీహెచ్‌ఎంసీకి బదిలీ చేసిన విషయాన్ని, గతంలో ఇదే ప్రాంతాన్ని "ఈకో-టౌన్ ప్రాజెక్టు" కోసం ప్రతిపాదించిన అంశాన్ని కూడా ఆమె ప్రస్తావించారు. ఉస్మాన్ సాగర్,హిమాయత్ సాగర్ పరిధిలో కాలుష్యానికి దారితీసే కార్యకలాపాలకు అనుమతి ఉండకూడదనే నిబంధనలను గుర్తు చేస్తూ ఈ ప్రాజెక్టును పునఃసమీక్షించాలని కోరారు.అదేవిధంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్-2016, ఈఐఏ నోటిఫికేషన్-2006 నిబంధనల ప్రకారం సెంట్రల్ సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీ కమిటీని ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని కేంద్ర మంత్రిని ఎంపీ డీకే అరుణ అభ్యర్థించారు.
ఇక బీజేపీ నాయకులు ఢిల్లీలో చేసిన ఫిర్యాదుపై జాతీయ కమిషన్ వెంటనే స్పందించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసు జారీ చేయడం ఈ ఉద్యమానికి తొలి విజయంగా వారు పేర్కొన్నారు.బాధిత గ్రామాల ప్రజల న్యాయమైన ఆందోళనకు కేంద్ర స్థాయిలో ప్రాధాన్యం లభించడం సానుకూల పరిణామమని తెలిపారు.ఈ సందర్భంగా సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ సమస్యను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన ఎంపీ డీకే అరుణకు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డినెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందె బాబన్న కృతజ్ఞతలు తెలిపారు. సిద్దాపూర్ డంసిద్దాపూర్ డంపింగ్ యార్డ్ పూర్తిగా రద్దు అయ్యే వరకు బీజేపీ ప్రజల తరఫున నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని వారు స్పష్టం చేశారు.ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ తరాల ప్రయోజనాల కోసం ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.

## మహిళ మెడలోని పుస్తెల గొలుసు లాక్కెళ్లిన దుండగులు..



**నాగోల్,(ప్రజావినికిడి):** ఆర్.కె నగర్ లోని చర్చి లో ప్రార్థనలు ముగించుకుని ఇంటికి వెళు _న్న ఓ మహిళ మెడలోని బంగారు పుస్తెల గొలుసును ముగ్గురు దుండగులు లాక్కెళ్లిన ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తట్టి అన్నారం ప్రాంతంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..జీవీఆర్ కాలనీకి చెందిన సాగ్గం ధనమ్మ(56) సాయంత్రం చర్చి నుంచి ఇంటికి నడుచుకుంటూ వెళ్తుండగా, హెచ్‌పీ గ్యాస్ గోదాం సమీపంలోని వీధిలో పల్సర్ బైక్‌పై వచ్చిన ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు ఆమె మెడలో ఉన్న సుమారు రెండున్నర తులాల బంగారు పుస్తెల గొలుసును లాక్కొని తట్టి అన్నారం వైపు పరారయ్యారు.బాధితురాలి ఫిర్యాదు మేరకు నాగోల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సమాచారం అందుకున్న వనస్థలిపురం ఏసీపీ కాశి రెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించి పోలీసు సిబ్బందికి తగిన సూచనలు చేశారు. నిందితుల ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగగా,ఘటన జరిగిన ప్రాంతంతో పాటు వారు పారిపోయిన మార్గంలోని సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తున్నారు.

## నల్ల కాగితాలతో 500 నోట్లు అంటూ బురిడీ

**కోటి కోసం 13 లక్షలు పోగొట్టుకున్న బాధితుడు**

**భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్ట్4,(ప్రజావినికిడి):** రూ.కోటి వస్తుందని నమ్మి రూ.13 లక్షలు పోగొట్టుకున్న సంఘటనలో నిందితుణ్ని అరెస్టు చేసినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. అశ్వారావుపేట ఠాణాలో మంగళవారం విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. డీఎస్పీ కథనం మేరకు.. ఏపీలోని ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం చేబ్రోలుకు చెందిన పత్తిపాటి ప్రేమ్‌చంద్ కొన్నాళ్ల కిందట అశ్వారావుపేట వచ్చి ఫైర్ కాలనీలో నివాసముంటున్నాడు. జల్సాలకు అలవాటు పడి మోసపూరితంగా సంపాదించే మార్గాలను ఎంచుకున్నాడు. అశ్వారావుపేటకు చెందిన వ్యాపారి మధుబాబును గత ఏడాది డిసెంబరులో కలిసి తనకు రూ.15 లక్షలు ఇస్తే రూ.కోటి ఇస్తానని మాయమాటలు చెప్పాడు. నోట్లను కళ్లెదుటే తయారు చేస్తానని నమ్మించి రసాయనాలు కలిపిన నీళ్లలో నల్లని కాగితాలను ముంచి అప్పటికే చేతి వేళ్ల మధ్య అసలు నగదు నోట్లు దాచి ఉంచిన అసలు రూ.500 నోట్లుగా మారినట్లు నమ్మించాడు. కొద్దిరోజుల్లోనే నల్లని కాగితాలను నోట్లుగా తయారు చేసి రూ.కోటి ఇస్తానని చెప్పాడు. దీనికి రూ.15 లక్షలు ఇవ్వాల్సి ఉంటుందన్నాడు. ఇది నమ్మిన మధుబాబు నిందితుడికి తొలి విడతగా రూ.11 లక్షలు ఇచ్చాడు. ఆ తర్వాత రసాయనాలు కొనుగోలు చేయాలని చెప్పడంతో మరో రూ.2 లక్షలు ఇచ్చాడు. నెలలు గడుస్తున్నా ఇస్తానన్న రూ.కోటి ఇవ్వకపోవడంతో మోసపోయినట్లు ఆలస్యంగా తెలుసుకున్న బాధితుడు పోలీసులను ఆశ్రయించి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశాడు. ÷ర్ కాలనీలో నిందితుడు ప్రేమ్‌చంద్‌ను మంగళవారం అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. నిందితుడి నుంచి రూ.500 నోట్ల పరిమాణంలో కత్తిరించిన 20,000 నల్లటి కాగితాలు 20 కట్టలు, రెండు రసాయనాల సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

## ఎంఎన్ జెలో అన్నదానం



**నాంపల్లి,(ప్రజా వినికిడి):** తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సైనీ (ముజీబ్),ఆసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తన సేవా కార్యక్రమాలను నిరంతరాయంగా కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం రోజు ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు,వారి వెంట ఉన్న సహాయకులకు డాక్టర్ ముజీబ్ తన స్వహస్తాలతో ఆహారాన్ని పంపిణీ చేశారు. తన తల్లిదండ్రులైన ఆసదుద్దీన్, అన్వరున్నీసా స్మారకార్థం ఏర్పాటు చేసిన ఈ ట్రస్ట్ ద్వారా, డాక్టర్ ముజీబ్ ప్రతి వారం ఆసుపత్రిలో ఈ రోగులకు భోజన సౌకర్యం కల్పిస్తున్నారు. ఆసుపత్రిలో చికిత్స కోసం దూర ప్రాంతాల నుండి వచ్చి, ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారికి ఈ అన్నదానం ఎంతో ఆసరాగా నిలుస్తోంది. కార్యక్రమంలో టి.ఎన్.జి.ఓ.ఎస్ యూనియన్ అసోసియేట్ అధ్యక్షుడు కె.ఆర్.రాజ్ కుమార్,వైస్ ప్రెసిడెంట్ ఖలీద్ అహ్మద్,శంకర్, ప్రచార కార్యదర్శి శ్రీ వైదిక శాస్త్ర, పాల్గొన్నారు. వీరితో పాటు ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆస్పత్రి యూనిట్ ప్రెసిడెంట్ బి. శివకుమార్, కార్యదర్శి చంద్ర శేఖర్, హైదరాబాద్ జిల్లా ఏ.పీ.ఆ.ర్వో మహ్మద్ వహీద్, మహ్మద్ ముస్తఫా, మహ్మద్ హబీబ్ చావుష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ, నిస్సహాయ స్థితిలో ఉన్న రోగులకు కడుపునిండా భోజనం పెట్టడం కంటే గొప్ప తృప్తి మరొకటి లేదు. సమాజం కోసం కొంతైనా తిరిగి ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాలు చేపడుతున్నాను. యూనియన్ నాయకులు, సభ్యులందరూ కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం నాకు మరింత ఉత్సాహాన్ని ఇస్తుంది.కష్టాల్లో ఉన్నవారికి చేయూతనివ్వడం మనందరి బాధ్యతని పేర్కొన్నారు.అంతేకాకుండా, ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలను, ఇతర సౌకర్యాలను కూడా ఆయన అడిగి తెలుసుకున్నారు. యూనియన్ పరంగా రోగులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు.

## సీబీఎస్ఈ క్లస్టర్ బ్యాడ్మింటన్‌లో స్వర్ణం..

**జాతీయ స్థాయికి ఆదికా కృషికా రెడ్డి ఎంపిక..**




**హిమాయత్ నగర్,(ప్రజా వినికిడి):** జూలై 31,నుంచి ఆగస్టు 3 వరకు నిర్వహించిన సీబీఎస్ఈ క్లస్టర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో మౌంట్ లిటెరా జీ స్కూల్ తరఫున పోటీపడిన ఆదికా కృషికా రెడ్డి అండర్-14 బాలికల జట్టు విభాగంలో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుని, సెప్టెంబర్ 29 నుంచి ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో జరగనున్న సీబీఎస్ఈ జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌కు అర్హత సాధించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన 150కు పైగా పాఠశాలలు పాల్గొన్న ఈ ప్రతిష్ఠాత్మక పోటీల్లో మౌంట్ లిటెరా జీ స్కూల్ జట్టు క్వార్టర్ ఫైనల్లో గాడియం స్కూల్‌ను, సెమీఫైనల్లో డీపీఎస్ స్కూల్‌ను, ఫైనల్లో సూర్య ది గ్లోబల్ స్కూల్ జట్టును వరుసగా ఓడించి స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది.గత మూడు సంవత్సరాలుగా మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీలో శిక్షణ పొందుతున్న ఆదికా కృషికా రెడ్డి ప్రతిరోజూ దాదాపు ఎనిమిది గంటల పాటు కఠోర సాధన చేస్తూ ఈ విజయాన్ని అందుకుంది. ఆమె అంకితభావం, క్రమశిక్షణ, పట్టుదల ఈ విజయానికి బలమైన పునాది అయ్యాయి.ఈ సందర్భంగా మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ వ్యవస్థాపకులు, చైర్మన్,హెడ్ కోచ్ వేణు ముప్పాల మాట్లాడుతూ ఆదికా కృషికా రెడ్డి ఈ విజయాన్ని ఒక్కరోజులో సాధించలేదనీ, గత మూడు సంవత్సరాలుగా నిరంతర కృషి, క్రమశిక్షణ, రోజుకు దాదాపు ఎనిమిది గంటల సాధనతో ఈ స్థాయికి చేరుకుందన్నారు. తమ కుమార్తె భవిష్యత్తును తమ చేతుల్లో పెట్టి,మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీపై సంపూర్ణ విశ్వాసం ఉంచి రాష్ట్రం,దేశంలో ఎక్కడ పోటీలు జరిగినా పంపిస్తూ ప్రోత్సహిస్తున్న ఆదికా కృషికా రెడ్డి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛ భారత్

**పేరూరులో దవాఖానలో పరిశుభ్రత కార్యక్రమం**



**వాజేడు,ఆగష్టు 5,(ప్రజావినికిడి):** స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా వాజేడు మండలం పేరూరు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాల్లో పెరిగిన పిచ్చి మొక్కలు, కలుపు మొక్కలు చెత్తాచెదారాన్ని తొలగించి ఆసుపత్రి ఆవరణను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు.ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది కలిసి శ్రమదానం చేసి పరిశుభ్రత పనులు చేపట్టారు. ఆసుపత్రి పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచడం ద్వారా దోమలు,ఈగలు మరియు వ్యాధులను వ్యాప్తి చేసే క్రిముల పెరుగుదలను నివారించవచ్చని సిబ్బంది తెలిపారు.ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాల సాధనకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## హైదరాబాద్ టీ అడ్డా టీ స్టాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బొంగునూరి కిషోర్ రెడ్డి




**కుత్బుల్లాపూర్, (ప్రజా వినికిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహదూర్‌పల్లి 294వ డివిజన్‌లో విష్ణువర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హైదరాబాద్ టీ అడ్డా టీ స్టాల్ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఫోటో కాల్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి (బీకేఆర్) ప్రారంభించారు. ఈ సందర్భంగా బొంగునూరి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేస్తూ కొత్త వ్యాపారాలను ప్రారంభించడం అభినందనీయమని పేర్కొన్నారు. వ్యాపారం విజయవంతంగా సాగాలని ఆకాంక్షిస్తూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏ.ఆర్.సాదు యాదవ్, శివారెడ్డి, సాయికుమార్, రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,టీం బీకేఆర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జైరామ్ నగర్‌లో పలు ప్రజా సేవా అభివృద్ధి కార్యక్రమాల పరిశీలన..



**కుత్బుల్లాపూర్,(ప్రజావినికిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని జై రామ్ నగర్‌లో నిర్వహించిన డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (డిసిడిపి) అవగాహన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇండియా పోస్ట్ అందిస్తున్న పోస్టల్ సేవింగ్స్, ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్,ఆధార్, పాస్‌పోర్ట్, ఇన్సూరెన్స్ సేవలతో పాటు, పోస్ట్ ఆఫీస్ ఖాతాల ద్వారా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు,ఆర్థిక సేవలు అదేవిదంగా ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా నూతనంగా మంజూరైన బోర్ పాయింట్ ఏర్పాటుకు సంబంధించి, సంబంధిత అధికారులు అలాగే కాలనీ సభ్యులతో కలిసి స్థలాన్ని పరిశీలించి, కాలనీ ప్రజల అవసరాలకు అనుగుణంగా బోర్ పాయింట్ ఏర్పాటు చేసే ప్రక్రియను పరిశీలించారు. అలాగే ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి కార్యక్రమం పురోగతిని సమీక్షించి, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదు అయ్యేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి. ఉన్నారు

## వెంకమ్మగూడ,శ్రీనివాసులగూడ గ్రామాలలో ఎల్లమ్మ బోనాల మహోత్సవం

### అమ్మవారి తొట్టేల ఊరేగింపులో పాల్గొన్నఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..



**నందిగామ,(ప్రజావినికిడి):** నందిగామ మండలం వెంకమ్మగూడ,శ్రీనివాసులగూడ గ్రామాలలో అత్యంత వైభవంగా నిర్వహించిన శ్రీ ఎల్లమ్మ అమ్మవారి బోనాల మహోత్సవం అలాగే అమ్మవారి తోట్టేల ఊరేగింపులో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,మొక్కులు చెల్లించుకున్నారుఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ,తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ ప్రజల్లో భక్తి, ఐక్యత, సామాజిక స్ఫూర్తిని పెంపొందించే మహోత్సవమని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులు,ఆయురారోగ్యాలు,ఐశ్వర్యాలతో ఉండాలని, అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులగూడ సర్పంచ్ కుమ్మరి పద్మమ్మ క్రిష్ణయ్య, మాజీ సర్పంచ్ చంద్రారెడ్డి,ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,రాంరెడ్డి రవీందర్ రెడ్డి,రాజేందర్ రెడ్డి,వడ్ల మల్లేష్,జన్ముల శ్రీను,ఉమ్మడి చేగుర్ వెంకమ్మ గూడ గ్రామ ప్రజలు,నాయకులు పాల్గొన్నారు.



## వీధి వ్యాపారుల చట్టం-2014ను కాలరాస్తున్నది

# అధికారులు, ప్రజాప్రతినిధులే

**కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్..**

**ఇప్పటికైనా వీధి వ్యాపారుల చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్..**

**వ్యాపారులను వేధించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి..**

**త్వరలో జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేస్తామని వెల్లడి..**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని ప్రజలకు నిత్యావసర వస్తువులు తొలుత అందుబాటులో ఉంచేది వీధి వ్యాపారులేనని, అలాంటి వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని కార్మిక సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ అన్నారు. వీధి వ్యాపారుల జీవనోపాధిని రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం వీధి వ్యాపారుల (జీవనోపాధి రక్షణ అదేవిదంగా వీధి వ్యాపార నియంత్రణ) చట్టం-2014ను తీసుకొచ్చిందని,అయితే ఆ చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులే దానిని నిర్లక్ష్యం చేస్తూ వీధి వ్యాపారులను వేధించడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు. షాద్‌నగర్‌లో రోడ్డు విస్తరణ పేరుతో జరిగిన చర్యల్లో ప్రధానంగా వీధి వ్యాపారుల డబ్బాలు, బండ్లనే తొలగించారని, అయితే పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టిన భవనాలపై అదే స్థాయిలో చర్యలు తీసుకున్నారా అనే ప్రశ్నకు అధికారులు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. వీధి వ్యాపారులు ఇబ్బందికరమైన ప్రాంతాల్లో వ్యాపారం నిర్వహిస్తే,చట్టం ప్రకారం టౌన్ వెండింగ్ కమిటీ సమావేశమై వారికి ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కానీ షాద్‌నగర్‌లో అలాంటి విధానం అమలులో కనిపించడం లేదని ఆయన అన్నారు. చౌరస్తా ప్రాంతంలో సమస్య ఉందనే పేరుతో టెలిఫోన్ ఎక్స్చేంజ్,పాల కేంద్రం గోడ సమీపంలో ఉన్న వీధి వ్యాపారుల డబ్బాలను పనికిరాకుండా ధ్వంసం చేశారని, అయితే అక్కడ ఆర్ అండ్ బీ శాఖ నిర్మించిన డ్రైనేజీ అవతలే ఆ డబ్బాలు ఉన్నాయని గుర్తు చేశారు. అదే ప్రాంతంలో ఎదురుగా ఉన్న ఒక బార్ అండ్ రెస్టారెంట్ గోడను మాత్రం కనీసం ముట్టుకోడానికి కూడా అధికారులు ధైర్యం చేయలేదని విమర్శించారు. వీధి వ్యాపారుల పట్ల వివక్ష చూపుతూ,వారి జీవనోపాధిని దెబ్బతీసేవిధంగావ్యవహరించడం సమంజసం కాదని పినపాక ప్రభాకర్ పేర్కొన్నారు. వెంటనే వీధి వ్యాపారుల చట్టం-2014ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని,ఇప్పటి వరకు చట్టాన్ని నిర్లక్ష్యం చేసి వీధి వ్యాపారులను ఇబ్బందులకు గురి చేసిన అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ అంశంపై త్వరలో జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేసి,వీధి వ్యాపారుల హక్కుల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు పినపాక ప్రభాకర్ తెలిపారు.

# శివయ్య కోసం కాలినడకన మార్వాడీల పవిత్ర జలాలతో కావడి యాత్ర..

**రామ్ మందిర్ నుంచి రామేశ్వరం దేవాలయం వరకు భక్తిశ్రద్ధలతో పాదయాత్ర**

**చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు**

**పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,పోలీసు అధికారులు,మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్,తదితర ప్రముఖులు**

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
షాద్ నగర్ మార్వాడి సంఘ్ ఆధ్వర్యంలో మంగళవారం 'కావడి యాత్ర'ని ఘనంగా నిర్వహించారు.
ప్రతి ఏటా షాద్ నగర్ పట్టణంలోని రామ్ మందిర్ నుంచి సహజ సిద్ధ నీటిని కుండల్లో నింపి కావడిల సహాయంతో పాదయాత్రగా భక్తిశ్రద్ధలతో బయలుదేరి వెళ్లి రామేశ్వరం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలోని శివాలయంలో అభిషేకం చేస్తారు. శివలింగానికి ఆ జలంతో భక్తితో అభిషేకం చేసి వ్యాపార అభివృద్ధి,సుఖసంతోషాల కోసం ప్రార్థిస్తారు. ఈ యాత్రలో మహిళలు,పిల్లలు,వృద్ధులు అన్న తేడా లేకుండా అందరూ పాల్గొంటారు.
కావడి చేతబట్టిన దగ్గర నుంచి కింద పెట్టకుండా ఈ యాత్ర మొత్తం పూర్తి చేస్తారు. ప్రతి ఒక్కరూ పాదరక్షలు లేకుండా కాషాయ వస్త్రాలు ధరించి



కావడి యాత్రలో పాల్గొంటారు. ఈ కావడీ యాత్రలో భాగంగా చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుంచి తిరిగి రామేశ్వరం బయలుదేరి వెళ్లారు. ఈ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,ఏసీపీ లక్ష్మీనారాయణ, సీఐ సీతారాం,మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్,వైస్ చైర్మన్



అందే మోహన్,కౌన్సిలర్లు తదితర ప్రముఖులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఇలాంటి కార్యక్రమం చేపట్టడం పట్ల మార్వాడిలను వారు అభినందించారు. ఈ కావడీ పాదయాత్రలో పార్వతీ పరమేశ్వరుల వేషదారులు, మహిళల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఈ కార్యక్రమంలో మార్వాడి సంఘం నాయకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ఎదురించక పోతె బికారులుగా మారుతాం..

## యువతరానికి బక్కని సందేశం..

**షాద్ నగర్,(ప్రజావినికిడి):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో నిర్వహించిన ఎల్బీనగర్ తెలుగుదేశం పార్టీ నాయకుల సమావేశంలో టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు,షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రస్తుతం నాయకులు అధికారం ఎటు ఉంటే ఆ పార్టీలో చేరుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకుల పార్టీ మార్పులు,ప్రతిపక్షం పాత్ర అలాగే నాయకత్వ నిబద్ధతపై ఆయన పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఇప్పుడు ఉన్న మంత్రులు టీడీపీలో ఉన్నోళ్లు టీఆర్ఎస్ లో మంత్రులుఅయ్యిండ్రు. టీఆర్ఎస్ లో ఉన్నోళ్లు అధికారం కోసం కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లి మంత్రులు అయ్యారనివివరించారు. ఒకాయన అయితే మూడు పార్టీలలో మంత్రిగా పని పనిచేసినట్లు చెప్పారు. ఇలాంటివి పరిస్థితులను చూస్తున్న యువతరం రేపు ఏం నేర్చుకుంటారని ప్రశ్నించారు.

**ఇప్పుడు ఉన్న రాజకీయ పరిణామాలతో సందిగ్ధంలో యువతరం**

అడిగేవాడు లేకపోతే అధికార పార్టీ ఇష్టం వచ్చినట్లు చేస్తారని తెలిపారు. ఒక రాజకీయ నాయకుడు ఒకటే పార్టీ,ఒకే జెండా,ఒకే నాయకత్వంలో ఉండాలని అభిప్రాయం తెలిపారు. దేశంలో బీసీలు అధికంగా ఉన్నారు అనుకో బీసీలు ముఖ్యమంత్రులు కాలేరని అన్నారు. జనాకర్షణ శక్తి ఉన్నోళ్లు పదవులు సాధిస్తారని అన్నారు. ప్రశ్నించే తత్వం,ప్రతిపక్ష పార్టీ లేనంత కాలం పార్టీ గాని,సమాజం కానీ అభివృద్ధి సాధ్యపడదని సూచించారు. ప్రతి ఒక్కరు ఆలోచించి సమాజాభివృద్ధిలోభాగస్వాములుకావాలని,



పర్యావరణాన్ని,మన చుట్టూ ఉన్న వనరులని పరిరక్షించాలని యువతకు సూచించారు. తెలుగుదేశం పార్టీ అధినేతనందమూరితారకరామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హైదరాబాద్ (డిఆర్ డిఎల్ ఓ) వెనుక భాగంలో రోషన్ దౌల కాలనీలో 560 మంది ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు(60) గజాల చొప్పున ఇళ్ల స్థలాల పట్టాలిచ్చారు.
అట్టి ఇంటి స్థలప్లాట్ ను బోదాసు పెంటయ్య అత్త (అరుణ) ఎన్టీఆర్ పైన తనకున్న అభిమానంతో ప్రస్తుతం లక్షల రూపాయల విలువైన ఈ ప్లాట్ ను బోదాసు పెంటయ్య ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు బహుకరించినట్లు చెప్పారు. అలాగే సొంత డబ్బుతో ఎన్టీఆర్ విగ్రహం తీసుకొచ్చి త్వరలో ప్రతిష్టించినట్లు తెలిపారు. త్వరలో తెలుగుదేశం పార్టీ పార్టీతోపాటు సమాజసేవ కార్యక్రమాలలో పాల్గొంటుందని వివరించారు.
తెలుగుదేశం పార్టీ వైద్యం,విద్య పై ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. 560 మంది తల్లిదండ్రులు లేని విద్యార్థులను ఎన్టీఆర్ ట్రస్ట్ భవనం ఉచితంగా వసతి



కల్పించి,చదువు చెప్తున్నారనీ తెలిపారు. అలాగే టిడిపి సభ్యత్వం ఉన్న 515 మంది కార్యకర్తలు అనారోగ్య కారణలతో మృతి చెందిన వారికి ఒక్కొక్కరికి (ఐదు)5లక్షల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కుమార్ గౌడ్, హైదరాబాదులోని ఎల్బీనగర్ ప్రాంతానికి చెందిన టిడిపినాయకులు విజయ్ నేత, సుభాని,పెంటయ్య,శ్రీశైలం గౌడ్,ఆసిఫ్,విశాల్,గిరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# వర్షాలు పడకుండా క్షుద్రపూజలు

## మాజీమంత్రి హరీష్ రావుపై పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ ఆరోపణలు

**హైదరాబాద్,ఆగస్టు 4:,(ప్రజావినికిడి):** బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీశ్ రావుపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. హరీశ్ రావు క్షుద్ర పూజలు చేస్తున్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో వర్షాలు పడకూడదని, కరువు రావాలని కోరుకుంటూ ఆయన క్షుద్ర పూజలు చేశారని మహేశ్ గౌడ్ ఆరోపించారు. అందుకు తమ వద్ద ఆధారాలు కూడా ఉన్నాయని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. అరుంధతి సినిమా తరహాలో ఆయన పూజలు నిర్వహిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీశ్ రావు ఈ ఏడాది మార్చి 2న తమిళనాడులోని తిరుచ్చికి, జూన్ 1న కర్ణాటకలోని శివమొగ్గకు వెళ్లారని.. ఆ తేదీల్లో ఆయన ఎక్కడ ఉన్నారో ప్రజలకు వివరించాలని మహేశ్ గౌడ్ డిమాండ్ చేశారు.తిరుపతికి వెళ్లినప్పుడు మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు.. అఘోరీ ఆలయానికి వెళ్లిన విషయాన్ని ఎందుకు గోప్యంగా ఉంచారని టీపీసీసీ



చీఫ్ ప్రశ్నించారు. ప్రజల సంక్షేమం కోసం దేవుడిని ప్రార్థించడం సహజమని.. కానీ మాజీ మంత్రి మాత్రం ప్రజలకు కీడు జరగాలని పూజలు చేశారని విమర్శించారు. తన రాజకీయ స్వార్థం కోసమే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ ఆరోపణలపై నిజాలు బయటపెట్టినందుకే అద్దంకి దయాకర్, సామ రామ్మోహన్‌లకు లీగల్ నోటీసులు పంపించారని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. అయితే లీగల్ నోటీసులకు తాము భయపడబోమని స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా అఘోరాలతో క్షుద్ర పూజలు చేశారనే ప్రచారం గతంలో జరిగిందని టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ చెప్పారు. ఇప్పుడు హరీశ్ రావుపై వస్తున్న ఆరోపణలతో కేసీఆర్ పూజలు కూడా నిజమేనని అనిపిస్తోందన్నారు. యాదగిరిగుట్టకు వెళ్లి పొర్లు దండాలు పెట్టి మరీ ఏం చేశారో ప్రజలకు హరీశ్ రావు చెప్పాలని ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. గతంలో మంత్రాలు, తంత్రాల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన ఘటనలు ఉన్నాయని, దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఇలాంటి ఆచారాలను బలంగా నమ్ముతారని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు.

# సిఎంఆర్ వ్యవస్థలో పారదర్శకత ముఖ్యం

### బకాయిలు చెల్లించని డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు -మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,ఆగస్ట్4,(ప్రజావినికిడి):** తెలంగాణలో కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్) వ్యవస్థపై పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక సమీక్ష నిర్వహించారు. సీఎంఆర్ వ్యవస్థలో పారదర్శకత, సాంకేతిక సంస్కరణలపై చర్చించారు. గత 10-12 ఏళ్లుగా సీఎంఆర్‌లో జరిగిన వ్యవహారాలపై లోతుగా పరిశీలన చేపట్టారు. ప్రభుత్వానికి సీఎంఆర్ బకాయిలు చెల్లించని డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు సమాచారం. బకాయిల వసూళ్లపై ప్రత్యేకంగా దృష్టిసారించారు.

ఇప్పటివరకు నిర్వహించిన విజిలెన్స్ దాడులు,



నమోదైన కేసులు, వాటి దర్యాప్తు పురోగతిపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. జిల్లాల వారీగా రైస్ మిల్లర్ల పనితీరు, సీఎంఆర్ బకాయిల పరిస్థితి, డిఫాల్టర్ల వివరాలపై అధికారులు నివేదికలు సమర్పించారు. ప్రభుత్వ ఆస్తుల రక్షణకు కొత్త వ్యూహాలను రూపొందించాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించి పౌర సరఫరాల శాఖ, విజిలెన్స్, లీగల్ విభాగాల ఉన్నతాధికారులకు సమావేశానికి హాజరుకావాలని ఆదేశాలు జారీ అయ్యాయి. రైతుల ప్రయోజనాలను పరిరక్షించడం, ప్రభుత్వ నిధుల రక్షణెళి ఈ సమావేశం ప్రధాన లక్ష్యమని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

# బోరుమన్న బోరుగడ్డ

### జగన్ ఇంటి ముందు బోరుగడ్డ అనిల్ నిరసన.. సజ్జలపై ఆరోపణలు

**అమరావతి ఆగస్టు04 ,(ప్రజావినికిడి):**
తాడేపల్లిలోని వైసీపీ అధినేత జగన్ నివాసం వద్ద బోరుగడ్డ అనిల్ కుమార్ తన భార్యతో కలిసి నిరసనకు దిగడం రాజకీయ వర్గాల్లో కలకలం రేపింది. గతంలో తనను వైసీపీ నేతగా చెప్పుకున్న అనిల్‌తో పార్టీకి ఎలాంటి సంబంధం లేదని గతంలోనే ఆ పార్టీ స్పష్టత ఇచ్చింది. అయితే తాజాగా జగన్ నివాసానికి చేరుకున్న ఆయన, పార్టీ సీనియర్ నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు.తనను జగన్ ఇంటికి వెళ్లకుండా సజ్జల తన అనుచరులతో కలిసి అడ్డుకుంటున్నారని, అంతేకాకుండా తనపై 'రౌడీషీటర్' అని తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని బోరుగడ్డ అనిల్ మండిపడ్డారు. తనపై ఎలాంటి రౌడీషీట్ లేదని హైకోర్టు స్పష్టం చేసిందని గుర్తుచేశారు. ఈ వ్యవహారంలో 12 మంది పోలీసులకు కోర్టు మెమో ఇచ్చిందని తెలిపారు.

తాను లండన్‌లో పీజీ పూర్తి చేశానని, తండ్రి మరణం తర్వాత ఇక్కడికి వచ్చి జగన్‌ను సీఎం చేయడమే లక్ష్యంగా కష్టపడ్డానని అన్నారు. వైఎస్సార్ సమాధి వద్ద ప్రమాణం చేసి మరీ పార్టీ కోసం పనిచేశానని పేర్కొన్నారు. కేంద్ర మంత్రులు సైతం తన ఇంటికి వస్తారని చెప్పుకొచ్చిన ఆయన, తనపై నిందలు వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# అభ్యంతరకర పోస్టులు పెడితే ఫిర్యాదు చేయడం తప్పా

### డిసిపి ఆనంద్‌బాబును ఎందుకు బదిలీ చేశారు

### రాహుల్‌పై విమర్శలు చేస్తే ఇలాగే వదిలేస్తారా

### మీడియా సమావేశంలో సిఎం రేవంత్‌పై కిషన్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్,ఆగస్ట్4,(ప్రజావినికిడి):** ప్రధానమంత్రి నరేంద్రమోదీపై అభ్యంతరకర పోస్టులు పెట్టిన వారిపై ఫిర్యాదు చేయడం రాజ్యాంగ హక్కు అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మెటాపై కేసు నమోదు చేసిన డీసీపీ ఆనంద్ బాబుని తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసిందని పేర్కొన్నారు. మంగళవారం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగం ప్రకారం పని చేసిన ఆ అధికారిని సీఎం రేవంత్‌రెడ్డి శిక్షించారని తెలిపారు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రేవంత్‌రెడ్డి ఆ డీసీపీని ట్రాన్స్‌ఫర్ చేశారని ఆరోపించారు. చట్టప్రకారం నడిచే అధికారులపై సీఎం వేటు వేస్తున్నారని ధ్వజమెత్తారు.



గత కేసీఆర్ ప్రభుత్వం ఫోన్‌ట్యాపింగ్ చేసి అధికార దుర్వినియోగం చేసిందని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం అదే తరహాలో వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై సోషల్ మీడియా సంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ మద్దతుతో ఉన్న టీవీకే ప్రభుత్వంలో... సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ప్రతిపక్ష నేతను అరెస్ట్ చేశారని తెలిపారు. మరి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడ కేసులు నమోదు చేసిన అధికారులను శిక్షిస్తోందని అన్నారు. రేపు రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కూడా ఇలానే వదిలేస్తారా..? అని ప్రశ్నించారు. సింగరేణికి మూడు కోల్ బ్లాక్‌లు కేటాయించామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మణుగూరు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించామని ప్రకటించారు. వేలంలో పాల్గొనేందుకు అనేకమంది ముందుకొచ్చారు కానీ.. సింగరేణి కష్టాలను దృష్టిలో ఉంచుకునే కేటాయించినట్లు వివరించారు. నైనీ, తాడిచర్ల బ్లాక్-2, మణుగూరు బ్లాక్‌లను.. సింగరేణికి కేటాయించడం మంచి పరిణామమని పేర్కొన్నారు. కొత్త బ్లాక్‌ల కేటాయింపుతో సింగరేణికి కొత్త ఆశలు వస్తాయని తెలిపారు. గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ సింగరేణిని దోచుకున్నాయని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు.

# ఇంజనీరింగ్ విద్యార్థుల ఆత్మస్థయిర్యం దెబ్బతీస్తారా

### సిఎం రేవంత్ వ్యాఖ్యలపై ఎంపి అర్వింద్ ఆగ్రహం



**న్యూఢిల్లీ,ఆగస్ట్4,(ప్రజావినికిడి):** ఇంజనీరింగ్ విద్యార్థులపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ ఖండించారు. విద్యార్థులు, తల్లిదండ్రుల ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీసేలా సీఎం వ్యాఖ్యలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్య పట్ల చిత్తశుద్ధి లేని వ్యక్తి విద్యాశాఖ మంత్రిగా ఉండటం సరైనది కాదని అరవింద్ అన్నారు. విద్యాశాఖ బాధ్యతలను మంత్రి శ్రీధర్ బాబుకు అప్పగిస్తే బాగుంటుందని సూచించారు. రాష్ట్రంలోని విద్యా వ్యవస్థను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆయన విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ అరవింద్ సవాల్ విసిరారు. ఎవరి సహకారం లేకుండా రేవంత్ రెడ్డి నామినేషన్ పత్రాలు నింపగలరా అని ప్రశ్నించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కూడా లేవని అరవింద్ ఆరోపించారు. కొన్ని పాఠశాలల్లో బ్లాక్ బోర్డులు, చాక్ పీసులు, విద్యార్థులకు సరైన మరుగుదొడ్లు లేని పరిస్థితి ఉందన్నారు. విద్యాశాఖ మంత్రిగా సీఎం ఒక్క ప్రభుత్వ పాఠశాలను అయినా సందర్శించారా అని ప్రశ్నించారు. ఉన్న పాఠశాలలను అభివృద్ధి చేయకుండా కొత్త పాఠశాలల నిర్మాణం పేరుతో ప్రభుత్వం కమిషన్ల కోసం ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీ అరవింద్ డిమాండ్ చేశారు.


# పరుగుల పందెంలో మెరిసిన ఇండో స్కూల్ చిన్నారులు

### షాద్ నగర్ ఇండో స్కూల్. చైర్మన్ సాగర్ అభినందన



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** రంగారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 1న సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా అథ్లెటిక్స్ పోటీల్లో షాద్ నగర్ ఇండో స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచిపేరుతీసుకొచ్చారు.అండర్-6 బాలుర విభాగంలో అశ్విత్ చారి 150 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం,60 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించాడు. అండర్-6 బాలికల విభాగంలో అశికా రెడ్డి 150 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం, 60 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం దక్కించుకుంది. అండర్-10 బాలికల విభాగంలో అలోఖ్య జట్టి 300 మీటర్ల పరుగు పందెంలో మూడో స్థానం సాధించగా, అండర్-8 బాలికల విభాగంలో అస్రా తభస్సుమ్ 200 మీటర్ల పరుగు పందెంలో మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది.ఈ నెల 7న వరంగల్-హనుమకొండలో జరగనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అండర్-6 విభాగంలో అశ్విత్ చారి, అశికా రెడ్డి ఎంపిక కావడం పాఠశాలకు మరోగౌరవంగానిలిచింది.పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను షాద్ నగర్ ఇండో స్కూల్ చైర్మన్ సాగర్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బాంబినో రాజు మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర వికాసానికి చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని, ప్రతి విద్యార్థి క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయాలతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ పాఠశాలయాజమాన్యాన్ని అభినందించారు.

# ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా పనిచేసే నాయకులు, ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎల్పి విప్ కేపీ.వివేకానంద్..




**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):** అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు మెరుగైన వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో నిరంతరం పనిచేసే నాయకులు కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ ఎల్పి విప్,ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ జీడిమెట్ల డివిజన్ కు చెందిన నిరుపేద దరఖాస్తుదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయించిన ఎల్ఓసీ పత్రాలను చింతల్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జీడిమెట్ల డివిజన్ కు చెందిన నాయకులు నిరుపేద దరఖాస్తుదారుల కుటుంబసభ్యులకు అందజేశారు. 132-జీడిమెట్ల డివిజన్ వెన్నెల గడ్డకు చెందిన అన్నబోయిన శాంత భర్త లేట్ మల్లేష్ (రూ.2,00,000/- లక్షలు)ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, రాకేష్ జాలిగం,చంద్ర శేఖర్ రెడ్డి, జయం చారి, డీజే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాదేవపురంలో గ్రేవీ యార్డ్ మంజూరు అలాగే మౌలిక సదుపాయాలు కల్పించాలి..

### కోలన్ హనుమంత్ రెడ్డిని కలిసిన మహాదేవపురం అసోసియేషన్ సభ్యులు..



**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధి మహాదేవపురం కాలనీ 277 డివిజన్, అసోసియేషన్ సభ్యులు మరియు కాలనీవాసులు మంగళవారం కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ సిద్ధనోళ్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో హనుమంత్ రెడ్డి ని కలవడం జరిగింది.మహదేవపురం కాలనీ రెవెన్యూ సమస్యలు మరియు కాలనీలలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అదేవిధంగా మహదేవపురం డివిజన్ కి ఒక గ్రేవి యార్డ్ మంజూరు చేయించవలసిందిగా పలు సమస్యలను వివరించడం జరిగింది.ఈ మేరకు ఆయన సానుకూలంగా స్పందిస్తూ రెవిన్యూ సమస్యని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి మరొకసారి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అదేవిధంగా డివిజన్లో ఇతర పెండింగ్ సమస్యలను కూడా వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మహదేవపురం అసోసియేషన్ సభ్యులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఈ20 పెట్రోల్ కల్తీపై కేంద్రం స్పష్టత..

## రోజుకు 12 సార్లు నాణ్యత పరీక్షలు

**ఆగస్టు 4 ,(ప్రజావినికిడి):**
ఈ20 పెట్రోల్ నాణ్యతపై వస్తున్న సందేహాలకు కేంద్ర ప్రభుత్వం మంగళవారం స్పష్టత ఇచ్చింది. దేశవ్యాప్తంగా ఇంధన నాణ్యతను చమురు మార్కెటింగ్ సంస్థలు (ఓఎంసీలు) నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని తెలిపింది. ప్రస్తుతం 87 వేలకు పైగా పెట్రోల్ బంకుల్లో రోజుకు 8 నుంచి 12 సార్లు కలుషిత/కల్తీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది.
దేశంలో ఇప్పటివరకు క్లోరైడ్ కలుషితానికి సంబంధించిన రెండు ఘటనలు మాత్రమే గుర్తించినట్లు పెట్రోలియం, సహజవాయు మంత్రిత్వ శాఖ తెలిపింది. ఆ రెండు పెట్రోల్ బంకుల్లో ఇంధన విక్రయాలను వెంటనే నిలిపివేసినట్లు పేర్కొంది.
ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 2 వేలకుపైగా ఇంధన




నమూనాలను క్లోరైడ్, సల్ఫైడ్ కలుషితానికి పరీక్షించినట్లు వెల్లడించింది. ఎక్కడైనా కలుషితం లేదా కల్తీ బయటపడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది. ఇంధన సరఫరా వ్యవస్థ మొత్తాన్ని ఓఎంసీలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించినట్లు తెలిపింది. ఈ20లో కలిపే ఇథనాల్ తప్పనిసరిగా బీఐఎస్ ఐఎస్ 15464 ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని కేంద్రం తెలిపింది. ఇథనాల్ స్వచ్ఛత కనీసం 99.6 శాతం ఉండాలని పేర్కొంది. ప్రతి సరఫరాతో పాటు నాణ్యత ధ్రువీకరణ నివేదిక తప్పనిసరిగా ఉండాలని వెల్లడించింది.
ఇథనాల్ నిల్వకు ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపింది. ప్రతి ట్యాంకర్‌ను స్వీకరించే ముందు పైభాగం, దిగువ భాగం నుంచి నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించింది. ప్రతి డెలివరీకి ముందు కూడా నాణ్యత తనిఖీలు తప్పనిసరిగా చేస్తున్నట్లు పేర్కొంది.
2024 జులై నుంచి 2026 జూన్ వరకు నాణ్యత ప్రమాణాలు పాటించని 302 ట్యాంకర్లను తిరస్కరించినట్లు కేంద్రం వెల్లడించింది. వీటిలో దాదాపు 10,500 కిలోలీటర్ల ఇథనాల్ ఉన్నట్లు తెలిపింది.

# అసోంలో ఇద్దరు జవాన్లను కాల్చిచంపి..

## ఆంధ్రప్రదేశ్ సీఆర్పీఎఫ్ అధికారి ఆత్మహత్య

**ఆగస్టు 4,(ప్రజావినికిడి):**
అసోంలోని సీఆర్పీఎఫ్ క్యాంపులో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఓ సీఆర్పీఎఫ్ అధికారి ఇద్దరు తోటి జవాన్లను కాల్చి చంపి, అనంతరం తాను కూడా ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనలో మరో జవాను తీవ్రంగా గాయపడ్డాడు.





మంగళవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో అసోంలోని నాగావ్ జిల్లా కతిమరిలో గల సీఆర్పీఎఫ్ 34వ బెటాలియన్ క్యాంపు ప్రధాన ద్వారం వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఏఎస్ఐ బల్లాని ప్రేమాంబరం విధుల్లో ఉన్న తోటి జవాన్లపై ఒక్కసారిగా కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో ఇద్దరు జవాన్లు ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోగా, మరో జవానుకు తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం ప్రేమాంబరం అదే తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఉదంతంతో క్యాంపులో ఒక్కసారిగా కలకలం రేగింది. సమాచారం అందుకున్న సీఆర్పీఎఫ్ ఉన్నతాధికారులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. కాల్పులకు దారితీసిన కారణాలపై విచారణ ప్రారంభించారు.

# పురుషులను గౌరవించడం మన సంప్రదాయం

## : టీజీఎస్ఆర్టీసీ బస్సులో బోర్డు!

**ఆగస్టు 4 ,(ప్రజావినికిడి):**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) బస్సులో కొత్తగా కనిపించిన బోర్డు ప్రస్తుతం ప్రయాణికుల దృష్టిని ఆకర్షిస్తోంది. "పురుషులను గౌరవించడం మన సంప్రదాయం.. వారి కోసం కేటాయించిన సీట్లలో వారినే కూర్చోనిద్దాం" అనే సందేశంతో కూడిన ఈ బోర్డు బస్సుల్లో దర్శనమివ్వగా, దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా




మారింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'మహాలక్ష్మి' పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో బస్సుల్లో ప్రయాణికుల రద్దీ గణనీయంగా పెరిగింది. మహిళా ప్రయాణికుల సంఖ్య విపరీతంగా పెరగడంతో, పురుషుల కోసం కేటాయించిన సీట్లలో సైతం ఇతరులు కూర్చుంటున్నారని, దీనివల్ల టికెట్లు కొని ప్రయాణించే పురుషులు నిలబడే ప్రయాణించాల్సి వస్తోందనే చర్చ గత కొంతకాలంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో 'పురుషులను గౌరవించడం మన సంప్రదాయం' అంటూ బోర్డులు ప్రత్యక్షమవ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే, ఈ బోర్డుల ఏర్పాటు అధికారికమా కాదా అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. మేడ్చల్, బాలానగర్ డిపోలకు చెందిన పలు బస్సుల్లో ఈ బోర్డులు కనిపించినట్లు సమాచారం.

# మరో బాదుడుకు సిద్ధం అవుతున్న ట్రంప్

## హెచ్-1బీ, ఎల్-1 పిటిషన్ల రెన్యువల్స్‌పై అదనపు ఫీజు

**వాషింగ్టన్,ఆగస్టు 4 ,(ప్రజావినికిడి):** వలసలపై ఉక్కుపాదం మోపుతున్న ట్రంప్ సర్కారు మరో వీసా ఫీజును తెరపైకి తెచ్చింది. బడా కార్పొరేషన్ల హెచ్-1బీ, ఎల్-1 పిటిషన్ల రెన్యువల్స్‌పై అదనపు ఫీజు విధించేలా ప్రతిపాదనలను సిద్ధం చేస్తుంది. ఈ దిశగా 9-11 రెస్పాన్స్ అండ్ బయోమెట్రిక్ ఎంట్రీ-ఎగ్జిట్ ఫీజును వీసా రెన్యూవల్స్‌కు వర్తించేలా రూపొందించిన నిబంధనలు తుది రూల్ మేకింగ్ దశకు చేరుకున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇది అమల్లోకి వస్తే కంపెనీలకు హెచ్-1బీ వీసాదారులను కొనసాగించడం మరింత భారంగా మారుతుందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. సగానికి పైగా హెచ్-1బీ వీసాదారులు, ఎల్-1వీ వీసాదారులు ఉన్న అమెరికన్ కంపెనీలపై ఈ అదనపు ఫీజును విధించేందుకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ, కార్మిక శాఖ, విదేశాంగ శాఖ కసరత్తు చేస్తున్నాయి. ప్రస్తుతం ఇలాంటి బడా సంస్థలు కొత్త విదేశీ వర్కర్లను స్పాన్సర్ చేసే సమయంలో హెచ్-1బీ, ఎల్-1 పిటిషన్లపై అదనంగా 4 వేల డాలర్ల ఫీజును చెల్లిస్తున్నాయి. ఇకపై విదేశీ ఉద్యోగిని కొనసాగించేందుకు చేసే రెన్యూవల్స్ విషయంలోనూ ట్రంప్ సర్కారు అదనపు ఫీజు విధించే అవకాశం ఉంది. అమెరికా పౌరసత్వ, వలస సేవల శాఖ లెక్కల ప్రకారం, ప్రభుత్వం జారీ చేసే హెచ్-1బీ అనుమతుల్లో అధిక శాతం రెన్యువల్స్‌కు సంబంధించినవే. 2025 సెప్టెంబర్ 30తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 4.06 లక్షల హెచ్-1బీ అప్లికేషన్లను ఆమోదించగా వాటిల్లో 71 శాతం రెన్యూవల్స్‌కు సంబంధించినవేనని తేలింది. కాబట్టి ఈ ఫీజు కూడా అమల్లోకి వస్తే భారతీయులపై మరింత భారం పెరిగే అవకాశం ఉందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# జగన్ సమక్షంలో వైసీపీలో చేరిన రేపల్లె నియోజకవర్గం టీడీపీ నేత



**బాపట్ల ఆగస్టు 4,(ప్రజావినికిడి):**
బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గంలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. రేపల్లెకు చెందిన టీడీపీ నేత గూడపాటి శ్రీనివాసరావు వైసీపీలో చేరారు. తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో జగన్ సమక్షంలో ఆయన పార్టీ కండువా కప్పుకున్నారు. గూడపాటికి వైసీపీ కండువా కప్పి జగన్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ... గూడపాటి శ్రీనివాసరావును వైసీపీ కుటుంబంలోకి హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నామని తెలిపారు. రేపల్లె నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి, రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా శ్రమించాలని పిలుపునిచ్చారు.
గూడపాటి శ్రీనివాసరావు చేరికతో రేపల్లె నియోజకవర్గంలో వైసీపీ మరింత బలపడిందని పార్టీ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. రానున్న రోజుల్లో క్షేత్రస్థాయి బలాబలాల దృష్ట్యా రేపల్లె నియోజకవర్గ రాజకీయం మరింత ఆసక్తికరంగా మారనుంది.


# వాళ్లది విధ్వంసం, మాది పునర్నిర్మాణం..

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేసిన చంద్రబాబు

**ఆగస్టు 4,(ప్రజావినికిడి):**
ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం నాడు శ్వేతపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనను "విధ్వంసం"గా అభివర్ణిస్తూ, తమ ఎన్డీయే ప్రభుత్వం చేపడుతున్నది "పునర్నిర్మాణం" అని స్పష్టం చేశారు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పూర్తిగా నాశనం చేశారని, సంస్థలను నిర్వీర్యం చేసి, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన గత రెండేళ్లలో చేపట్టిన దిద్దుబాటు చర్యలు, భవిష్యత్ ప్రణాళికలను ఆయన సమగ్రంగా వివరించారు.

**గత ఐదేళ్లది విధ్వంసం.. మాది పునర్నిర్మాణం**

2024 ఎన్నికల్లో ప్రజలు చారిత్రక తీర్పు ఇచ్చారని, ఇది ఒక నిశ్శబ్ద విప్లవం అని చంద్రబాబు అభివర్ణించారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో భయంకరమైన పరిస్థితులు నెలకొన్నాయని, స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితి కూడా లేదని అన్నారు. ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంస పాలన ప్రారంభమైందని, అమరావతిని ఆపేసి, పోలవరాన్ని నిర్వీర్యం చేసి, పారిశ్రామికవేత్తలను తరిమికొట్టి "బ్రాండ్ ఆంధ్రప్రదేశ్"ను పూర్తిగా దెబ్బతీశారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రధాని నరేంద్ర మోదీ, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సహకారంతో రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టేందుకు అనునిత్యం శ్రమిస్తున్నామని తెలిపారు.



**విభజన నష్టం కంటే విధ్వంసమే ఎక్కువ**

2014లో రాష్ట్ర విభజన బాధాకరమైనప్పటికీ, 2019-24 మధ్య జరిగిన విధ్వంసం అంతకంటే భయంకరమైన మానసిక వేదనను మిగిల్చిందని చంద్రబాబు అన్నారు. విభజన సమయంలో 58% జనాభాకు 46% వనరులే వచ్చాయని, అయినా ఐదేళ్లలో కష్టపడి ఆర్థిక వ్యవస్థను ఒక దారికి తెచ్చామని గుర్తుచేశారు. కానీ, గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలనూ నాశనం చేసిందని, అధికారుల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసి, రాష్ట్రాన్ని అగమ్యగోచర స్థితిలోకి నెట్టిందని విమర్శించారు.
గత ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య తలసరి ఆదాయంలో వ్యత్యాసం విపరీతంగా పెరిగిపోయిందని చంద్రబాబు అంకెలతో సహా వివరించారు. "2014-15లో తెలంగాణ, ఏపీ మధ్య తలసరి ఆదాయ వ్యత్యాసం రూ.30,201గా ఉండేది. మా ఐదేళ్ల పాలనలో దాన్ని రూ.25,000కు తగ్గించగలిగాం. కానీ, 2019-24 మధ్య కాలంలో ఈ వ్యత్యాసం ఏకంగా రూ.1,06,854కు పెరిగిపోయింది. ఒకవేళ 2014-19 మధ్య సాధించిన 13.5% వృద్ధిరేటు కొనసాగి ఉంటే, రాష్ట్రానికి అదనంగా రూ.76,195 కోట్ల ఆదాయం వచ్చేది. అప్పుడు అప్పులు చేయాల్సిన అవసరం ఉండేది కాదు" అని ఆయన విశ్లేషించారు.
గత ప్రభుత్వం రాష్ట్రాన్ని రూ.9.74 లక్షల కోట్ల అప్పుల ఊబిలో ముంచిందని, నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం ఏపీ 'జీరో డెట్ సస్టైనబిలిటీ' స్థితికి చేరిందని, అంటే అప్పు పుట్టని దుస్థితికి వచ్చిందని చంద్రబాబు తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక పెండింగ్‌లో ఉన్న రూ.48,616 కోట్ల బిల్లుల్లో ఇప్పటికే రూ.29,000 కోట్లకు పైగా చెల్లించామని, ఉద్యోగుల బకాయిలు రూ.30,849 కోట్లు క్లియర్ చేశామని వివరించారు. అధిక వడ్డీలకు తీసుకున్న రూ.50,000 కోట్ల విలువైన 370 రుణాలను పునఃసమీక్షించి (రీ-నెగోషియేట్), ఏటా రూ.1,100 కోట్ల చొప్పున మొత్తం రూ.8,269 కోట్ల ఆదా చేశామన్నారు. నిధులు పక్కదారి పట్టడంతో నిలిచిపోయిన 86 కేంద్ర ప్రాయోజిత పథకాలను పునరుద్ధరించి, రూ.29,890 కోట్లు డ్రా చేయగలిగామని తెలిపారు.

# మీ ఫోన్‌కు స్పామ్ కాల్స్ వస్తున్నాయా?..

## 263 సంస్థలను బ్లాక్‌లిస్ట్ చేసిన కేంద్రం!

**ఆగస్టు 4,(ప్రజావినికిడి):**
దేశవ్యాప్తంగా మొబైల్ వినియోగదారులను వేధిస్తున్న అనవసర వాణిజ్య కాల్స్, సందేశాలపై (యూసీసీ) కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో (ఏప్రిల్-జూన్) ఏకంగా 1,83,000 టెలికాం వనరులపై చర్యలు తీసుకున్నట్లు కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ నేడు వెల్లడించింది. నిబంధనలు ఉల్లంఘించిన 263 టెలిమార్కెటింగ్ సంస్థలను (సెండర్స్) బ్లాక్‌లిస్ట్‌లో పెట్టినట్లు స్పష్టం చేసింది. ఈ మూడు నెలల కాలంలో దేశంలోని టెలికాం నెట్‌వర్క్‌లో మొత్తం 73,082 కోట్ల కాల్స్ చోటుచేసుకోగా, వాటిలో 10.85 లక్షల ఫిర్యాదులు స్పామ్ కాల్స్‌కు సంబంధించి నమోదయ్యాయి. అంటే, ప్రతి పది లక్షల కాల్స్‌కు సగటున 1.5 ఫిర్యాదులు అందినట్లు ప్రభుత్వం పేర్కొంది. మొత్తం ఫిర్యాదుల్లో 89 శాతం 'ట్రాయ్'కు చెందిన డీఎన్డీ (డీఎన్‌డీ) యాప్ ద్వారానే వచ్చినట్లు తెలిపింది. స్పామ్ కాల్స్‌ను అరికట్టేందుకు బహుముఖ వ్యూహాన్ని అమలు చేస్తున్నామని, ఇందులో భాగంగా అవుట్‌గోయింగ్ కాల్స్ నిలిపివేయడం, సిమ్ కార్డులను దీర్ఘకాలికంగా డిస్‌కనెక్ట్ చేయడం, అన్ని ఆపరేటర్ల




నెట్‌వర్క్‌లలో సెండర్లను బ్లాక్‌లిస్ట్ చేయడం వంటి చర్యలు తీసుకుంటున్నామని మంత్రిత్వ శాఖ వివరించింది.
టెక్నాలజీ సాయంతో కూడా స్పామ్ కాల్స్‌కు కళ్లెం వేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఏఐ ఆధారిత వ్యవస్థ ద్వారా సుమారు 2,443 కోట్ల అనుమానిత స్పామ్ కాల్స్, ఎస్సెమ్మెస్‌లను గుర్తించినట్లు వెల్లడించింది. దీనివల్ల వినియోగదారులు అప్రమత్తమై, ఆ కాల్స్‌ను తిరస్కరించడానికి లేదా జాగ్రత్తగా స్వీకరించడానికి అవకాశం కలిగింది. అంతేగాక అనుమానిత సెండర్లకు కేవలం వారం రోజుల్లోనే 2.43 లక్షల హెచ్చరిక నోటిఫికేషన్లు జారీ చేసినట్లు పేర్కొంది.
వినియోగదారులు తమకు అనవసర ప్రచార కాల్స్, సందేశాలు రాకుండా ఉండేందుకు డీఎన్డీ (ఐశీ చీశ్ ఐఱర్‌బతీఎ) సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం సూచించింది. ట్రాయ్ డీఎన్డీ యాప్, టెలికాం సర్వీస్ ప్రొవైడర్ యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారా, లేదా 1909 నంబర్‌కు కాల్ చేసి గానీ, ఎస్సెమ్మెస్ పంపి గానీ డీఎన్డీ ప్రాధాన్యతలను నమోదు చేసుకోవచ్చు. అయితే, ఇప్పటికీ దేశంలో 112 కోట్ల మందికి పైగా సబ్‌స్క్రైబర్లు డీఎన్డీ కోసం నమోదు చేసుకోలేదని, దీంతో వారికి రిజిస్టర్డ్ టెలిమార్కెటర్ల నుంచి వాణిజ్య సందేశాలు వస్తున్నాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. డీఎన్డీ నమోదు చేసుకున్న వారి ఫోన్లకు 148 కోట్ల ప్రచార కాల్స్, 730 కోట్ల ప్రచార ఎస్సెమ్మెస్‌లు రాకుండా విజయవంతంగా అడ్డుకున్నట్లు వివరించింది. వినియోగదారుల సౌలభ్యం కోసం ప్రచార కాల్స్‌కు 140 సిరీస్‌ను, బ్యాంకింగ్, ఫైనాన్స్, ప్రభుత్వ సేవల వంటి లావాదేవీల కాల్స్‌కు 1600 సిరీస్‌ను ట్రాయ్ ప్రత్యేకంగా కేటాయించిన విషయాన్ని గుర్తు చేసింది. ఈ నంబర్ల ద్వారా కాల్స్ వస్తే వాటిని సులభంగా గుర్తించే వీలుంటుంది.

# ప్రశాంత్ కిశోర్ విజయంతో మారనున్న సమీకరణాలు

## బిజెపి సహా అన్ని పార్టీలకు ఇక ముప్పే

**పాట్నా,ఆగస్టు 4,(ప్రజావినికిడి):** బీహార్‌లో బిజెపి తీరును ప్రజలు వ్యతిరేకిసక్తున్నారనడానికి బాంకీపూర్ ఉప ఎన్నిక ఫలితమే నిదర్శనమని చెప్పాలి. బిజెపి కంచుకోటను వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ బద్దలు కొట్టారు. నిజానికి అక్కడ ప్రజలు బిజెపి పట్ల అదే విధేయతను ప్రకటించడం లేదని తేలింది. బాంకీపూర్‌ను నిలబెట్టుకోవడం కోసం బీజేపీ అన్ని అడ్డదారులూ తొక్కిందని, పోలీసు ఉన్నతాధికారులు దానికి ఏజెంట్లుగా పనిచేశారని, తన పార్టీ కార్యకర్తలను జైళ్ళలో కుక్కారని ప్రశాంత్ కిశోర్ పెద్ద పెద్ద ఆరోపణలు చేశారు. అయినా బిజెపి గెలవలేక పోయిందని విమర్శించారు.
ఐదేళ్ళక్రితం ఎన్నికల వ్యూహకర్త పాత్రకు స్వస్తిచెప్పి, రెండేళ్ళపాటు బిహార్ అంతా కాలినడకన కలయదిరిగి, ఒక ఆదర్శవంతమైన మేనిఫెస్టోతో ఆయన రాజకీయ రంగప్రవేశం చేశాడు. తాను ఎన్నికల్లో నిలబడకుండా, ఓ ఐదు అసెంబ్లీ స్థానాలు మినహా అన్నింటిలోనూ తన పార్టీ అభ్యర్థులను నిలబెట్టాడు. ఓ



మూడున్నరశాతం ఓటువాటా దక్కింది కానీ, ఒక్కరంటే ఒక్కరు కూడా గెలవలేదు. ఆ ఘోర పరాజయం నుంచి ఏడాది తిరిగేసరికి ఇప్పుడు దక్కిన విజయం ఆయనకు పెద్ద ఉపశమనం. తాను ఇప్పుడు ఓడినా పోయేదేమీ లేదని, ఒకవేళ నెగ్గితే, ఏకంగా బీజేపీ అధ్యక్షుడి కుటుంబాన్ని ఢీకొని, కంచుకోటను స్వాధీనం చేసుకున్న ఘనత దక్కుతుందని పీకే అనుకొనివుంటారు. ఒక ఎమ్మెల్యే సీటు కంటే, దేశంలో కొద్దినెలలుగా చోటుచేసుకుంటున్న పరిణామాల ప్రభావం ఓటర్లమీద ఏ స్థాయిలో ఉన్నదో, బిహార్ ఓటర్లు ప్రత్యామ్నాయం గురించి చూస్తున్నదీ లేనిదీ తేల్చుకోవాలనుకొని ఉంటారు. అగ్రకులాలతో పాటు, యాదవులు, ముస్లింలు, దళితులు, ఎంబీసీ, ఈబీసీ ఓటర్లు సైతం ప్రశాంత్‌కిశోర్‌కు ఓటుచేయడం వల్లనే 20వేల మెజారిటీ సాధ్యపడిందని విశ్లేషకుల అభిప్రాయం. సర్వసాధారణంగా ఉపఎన్నికల్లో అధికారపార్టీయే విజయాలు సాధిస్తుంది. కానీ, బిహార్ పరిస్థితి వేరు. శాసనసభ ఎన్నికల పోరుకు సారథ్యం వహించి, కూటమిని గెలిపించి, అనేక నాటకీయ పరిణామాల మధ్య అనతికాలంలోనే నితీశ్‌కుమార్ తప్పుకున్నారు. అనూహ్యంగా తెరమీదకు వచ్చిన తొలి బీజేపీ ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి మీద రాష్ట్ర ప్రజల తొలి తీర్పు ఇది అని పీకే పార్టీ ఆరోపిస్తోంది. బిహార్‌తో పాటు, తన ఏలుబడిలో ఉన్న మధ్యప్రదేశ్‌లోనూ మరో స్థానాన్ని కోల్పోయిన బీజేపీకి, మోదీ స్వరాష్ట్రం గుజరాత్ ఒక్కటే ఉపశమనాన్ని ఇచ్చింది. ఇదంతా ఒక్ ఎత్తయితే బీహార్‌లో ప్రశాంత్ కిశోర్ రాజకీయ ప్రస్థానానికి పునాది పడిందని చెప్పుకోవాలి. ఈ ఒక్కసీటుతో పికె ఇక దూకుడు ప్రదర్శించే అవకాశం ఉంది. బిజెపి, ఆర్జెడి, నితీశ్ పార్టీలో ఉన్న అసంతృప్తిని తనకు అనుకూలంగా మలచుకునే సత్తా పికెకు ఉంది. రానున్న రోజుల్లో అక్కడ పికె ప్రభావం పెరిగినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు.

# రహానేపై సునీల్ గవాస్కర్ ప్రశంసల జల్లు

టీమిండియా మాజీ క్రికెటర్ అజింక్యా రహానేపై దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ ప్రశంసల జల్లు కురిపించాడు. భారత క్రికెట్‌లో అజింక్యా రహానే అజాత శత్రువని కొనియాడాడు. రహానే సగర్వంగా ఆట నుంచి నిష్క్రమించాడని కొనియాడాడు. అయినా రహానేకు భారత క్రికెట్‌లో అన్యాయమే జరిగిందని, రావాల్సిన గుర్తింపు రాలేదని పేర్కొన్నాడు. ఇటీవల అజింక్యా రహానే అన్ని ఫార్మాట్ల క్రికెట్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. తన నిర్ణయాన్ని వెల్లడిస్తూ రహానే భావోద్వేగానికి గురయ్యాడు. రహానే రిటైర్మెంట్‌పై తాజాగా స్పందించిన గవాస్కర్.. రాహుల్ ద్రవిడ్ తరహాలోనే అతని సారథ్యానికి తగిన గుర్తింపు రాలేదని అభిప్రాయపడ్డాడు. 'కెప్టెన్‌గా అజింక్యా రహానేకు అద్భుతమైన రికార్డ్ ఉంది. అతను 6 టెస్ట్‌లకు కెప్టెన్సీ చేస్తే.. నాలుగు విజయాలు సాధించాడు. ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. రాహుల్ ద్రవిడ్ సారథ్యంలోనూ భారత్ అద్భుతమైన విజయాలు సాధించింది. కానీ అతనికి దక్కాల్సిన గుర్తింపు రాలేదు. అలాగే రహానే నాయకత్వానికి కూడా గుర్తింపు లభించలేదు. అయితే భారత క్రికెట్‌లో ఇది సర్వసాధారణం. జట్టు గెలిచినప్పుడు వ్యక్తిగత ప్రదర్శనలను కొనియాడటం.. ఓడినప్పుడు మాత్రం కెప్టెన్, కోచ్‌లను నిందించడం సాధారణమే. 2021 ఆస్ట్రేలియా పర్యటనలో తొలి టెస్ట్‌లో టీమిండియా 36 పరుగులకే ఆలౌటై ఘోర పరాజయం మూటగట్టుకుంది. ఆ తర్వాత కోచ్ రవిశాస్త్రితో కలిసి రహానే జట్టును మెరుగైన స్థితికి చేర్చాడు. ఆస్ట్రేలియాకు కంచుకోట లాంటి బ్రిస్బేన్ గబ్బా మైదానంలో భారత్‌కు చిరస్మరణీయమైన విజయాన్ని అందిచి సిరీస్ అందించాడు. వాస్తవానికి గబ్బా టెస్ట్‌కు స్టార్ ఆటగాళ్లంతా గాయాలు, వ్యక్తిగత కారణాలతో అందుబాటులో లేకుండా పోయారు. అయినా కుర్రాళ్లతో రహానే జట్టును అద్భుతంగా నడిపించి గొప్ప విజయాన్ని అందించాడు. రహానే నిస్వార్థమైన ఆటతీరుకు అభిమానుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. అతను సగర్వంగా ఆట నుంచి వైదొలిగాడు. ఆటలో ఒక్క శత్రువు కూడా లేని క్రికెటర్లు నాకు తెలిసి అరడజను కంటే తక్కువమందే ఉంటారు. వారిలో రహానే ఒకడు'అని గవాస్కర్ పేర్కొన్నాడు.



# కోహ్లీ లాంటి ప్లేయర్ మళ్లీ దొరకడు



## • కోహ్లీపై రవిశాస్త్రి ప్రశంసల వర్షం

భారత క్రికెట్ దిగ్గజం క్రికెటర్‌పై మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి ప్రశంసల వర్షం కురిపించారు. అలాంటి ఆటగాడు భారత క్రికెట్‌కు మళ్లీ దొరకడం చాలా కష్టమని, అతను జట్టుకు చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అతను భారత జట్టుకు ఇన్ని సంవత్సరాలు ఆడటం దేశ క్రికెట్‌కు దక్కిన అదృష్టమని ఆయన పేర్కొన్నారు. ఇంతకీ ఆ ప్లేయర్ ఎవరు అని అనుకుంటున్నారా? ఇంకెవరు కింగ్ విరాట్ కోహ్లీ.రవిశాస్త్రి మాట్లాడుతూ.. "ఇన్ని సంవత్సరాలుగా విరాట్ కోహ్లీ భారత క్రికెట్‌కు లభించడం అదృష్టమని, అతని లేకపోవడం అతని గొప్పతనాన్ని మరింతగా చాటిచెబుతుందని తాను నమ్ముతున్నానని, అతనిలాంటి ఆటగాడు భారత క్రికెట్‌కు మరెన్నడూ దొరకదని రవిశాస్త్రి అన్నారు." అని అన్నారు. అలాగే ఒక వ్యక్తి విలువ అతను ఉన్నప్పుడు కంటే, అతను లేకపోయిన తర్వాతే ఎక్కువగా అర్థమవుతుందని వ్యాఖ్యానించారు. కోహ్లీ కూడా అలాంటి ఆటగాడేనని, అతను జట్టులో లేకపోవడం ద్వారా అతని గొప్పతనం ఎంతటిదో అభిమానులు, క్రికెట్ ప్రపంచం మరింతగా గుర్తిస్తాయని చెప్పారు.టెస్టు, వన్డే, టీ20 ఫార్మాట్లలో కోహ్లీ సాధించిన పరుగులు, ఎన్నో చారిత్రాత్మక విజయాల్లో పోషించిన పాత్ర, భారత జట్టును ప్రపంచ క్రికెట్‌లో అగ్రశ్రేణి జట్టుగా నిలబెట్టడంలో అతని కృషి ఎప్పటికీ గుర్తుండిపోతాయని రవిశాస్త్రి కొనియాడారు. కోహ్లీ కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడు రవిశాస్త్రి భారత జట్టు హెడ్ కోచ్‌గా పనిచేశారు. ఈ ఇద్దరి కలయికలో భారత్ విదేశాల్లో చారిత్రాత్మక టెస్టు విజయాలు నమోదు చేయడంతో పాటు, ఆస్ట్రేలియాలో టెస్టు సిరీస్ గెలిచి చరిత్ర సృష్టించింది. అందుకే కోహ్లీ సామర్థ్యం, నాయకత్వం గురించి రవిశాస్త్రి చేసిన వ్యాఖ్యలకు ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది. రవిశాస్త్రి చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# అత్యంత ఖరీదైన ప్లేయర్‌గా బెన్ స్టోక్స్

న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్ ఓటమి అనంతరం ఇంటర్నేషనల్ క్రికెట్?కు వీడ్కోలు పలికిన ఇంగ్లాండ్ మాజీ టెస్టు కెప్టెన్, స్టార్ ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్ సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టబోతున్నారు. జూన్ 2026లో ఇంటర్నేషనల్ క్రికెట్ నుంచి తప్పుకున్న 35 ఏళ్ల ఈ లెజెండ్ ప్లేయర్, క్రికెట్‌కు పూర్తిగా దూరం కావడం లేదని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా జరిగే వివిధ లీగ్‌లు, ఫ్రాంచైజీ టోర్నమెంట్లలో కొనసాగాలని నిశ్చయించుకున్నారు. రిటైర్మెంట్ ప్రకటించగానే నేరుగా కోచింగ్ లేదా కామెంట్రీ వైపు వెళ్లకుండా, యాక్టివ్ ప్లేయర్‌గానే మైదానంలో అడుగుపెట్టాలని ఆయన నిర్ణయించుకోవడం అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.ఆస్ట్రేలియాకు చెందిన ప్రముఖ టీ20 లీగ్ బిగ్ బాష్ లీగ్లో ఆడేందుకు బెన్ స్టోక్స్ విపరీతమైన ఆసక్తి చూపిస్తున్నారు. కోడ్ స్పోర్ట్స్ నివేదిక ప్రకారం.. అనేక బీబీఎల్ ఫ్రాంచైజీలు ఈ స్టార్ ఆల్‌రౌండర్‌ను తమ జట్టులోకి తీసుకునేందుకు తీవ్రంగా పోటీపడుతున్నాయి. ఇందులో 2026/27 సీజన్ కోసం బెన్ స్టోక్స్‌ను సైన్ చేసే రేసులో సిడ్నీ సిక్సర్స్ అందరికంటే ముందుంది. ఇంగ్లాండ్ మాజీ వైట్-బాల్ కోచ్ మాథ్యూ మోట్ ప్రస్తుతం సిడ్నీ సిక్సర్స్ జట్టుతో ఉండటం వారికొక పెద్ద అడ్వాంటేజ్‌గా మారింది. వీరిద్దరి కాంబినేషన్‌లోనే ఇంగ్లాండ్ జట్టు ఆస్ట్రేలియాలో 2022 టి20 ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. ఆనాడు మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో పాకిస్థాన్‌తో జరిగిన ఫైనల్లో స్టోక్స్ నాటౌట్‌గా 52 రన్స్ చేసి మ్యాచ్ విన్నర్‌గా నిలిచారు. బెన్ స్టోక్స్‌కు బిగ్ బాష్ లీగ్ కొత్తేమీ కాదు. ఆయన గతంలో 2014/15 సీజన్‌లో మెల్‌బోర్న్ రెనెగేడ్స్ తరఫున ఆడి తన సత్తా చాటారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో సిడ్నీ సిక్సర్స్‌తో పాటు హోబార్ట్ హరికేన్స్ కూడా స్టోక్స్‌ను దక్కించుకోవాలని ఆరాటపడుతోంది. క్రికెట్ టాస్మానియా మేనేజ్‌మెంట్ ఇప్పటికే ఈ ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్‌ను తమ జట్టు వైపు తిప్పుకోవడానికి ప్రయత్నాలు మొదలుపెట్టింది. ప్రస్తుతం స్టోక్స్ తన హోమ్ కౌంటీ అయిన దర్హామ్ జట్టు తరఫున కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో రాణిస్తున్నారు. ఈ భారీ డీల్ విలువ దాదాపు 600,000 ఆస్ట్రేలియన్ డాలర్లు ఉండవచ్చని సమాచారం. రాబోయే బీబీఎల్ సీజన్లలో కనీసం కొన్ని మ్యాచ్‌లకైనా స్టోక్స్ ఆడేలా ఒప్పందం కుదుర్చుకోవాలని క్రికెట్ ఆస్ట్రేలియా భావిస్తోంది. ఈ డీల్ గనుక పూర్తయితే, బిగ్ బాష్ లీగ్ చరిత్రలోనే అత్యంత భారీ ధర పొందిన విదేశీ క్రికెటర్‌గా బెన్ స్టోక్స్ ఆల్-టైమ్ రికార్డు సృష్టిస్తారు.

# ఐదేళ్ల ప్రయాణం చిరస్మరణీయం..


## • టీమిండియా ఫీల్డింగ్ కోచ్ దిలీప్ భావోద్వేగం!

టీమిండియా ఫీల్డింగ్ కోచ్ బాధ్యతల నుంచి తప్పుకున్న టీ దిలీప్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యాడు. టీమిండియా ఫీల్డింగ్ కోచ్‌గా తన ప్రయాణం ముగిసిందని, ఈ ఐదేళ్లు తన జీవితంలో మధుర జ్ఞాపకంగా మిగిలిపోతాయని పేర్కొన్నాడు. హైదరాబాద్‌కు చెందిన టీ దిలీప్ 2021లో టీమిండియా ఫీల్డింగ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. తన హయాంలో జట్టులో అద్భుతమైన మార్పు తీసుకొచ్చాడు. ముఖ్యంగా డ్రెస్సింగ్ రూమ్‌లో బెస్ట్ ఫీల్డర్ అవార్డ్‌ను ప్రవేశపెట్టి ఆటగాళ్లలో పోటీతత్వాన్ని పెంచాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 తర్వాత టీమిండియా ఫీల్డింగ్ ప్రమాణాలు పడిపోయాయి. ముఖ్యంగా ఇంగ్లండ్, ఐర్లాండ్ పర్యటనల్లో భారత జట్టు ఘోర పరాజయాలను చవిచూడటంతో టీ దిలీప్ కాంట్రాక్ట్‌ను బీసీసీఐ పొడిగించలేదు. దాంతో అతని స్థానంలో శుభదీప్ ఘోష్ నూతన ఫీల్డింగ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలోనే దిలీప్ తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా సుదీర్ఘ పోస్ట్‌ను పంచుకున్నాడు. తనకు సహకరించిన కెప్టెన్లు, కోచ్‌లు, ఆటగాళ్లతో పాటు బీసీసీఐ కృతజ్ఞతలు తెలిపాడు.'ఈ ఐదేళ్ల ప్రయాణం గురించి చెప్పడానికి మాటలు సరిపోవు.



టీమిండియా సపోర్ట్ స్టాఫ్‌లో చేరే ముందే.. నా సర్వస్వం ఇవ్వాలని భావించాను. తొలి రోజు నుంచి అదే లక్ష్యంతో పనిచేశాను. ఫీల్డింగ్ కోచ్‌గా జట్టుతో ప్రయాణం చేయడం పట్ల నేను కృతజ్ఞుడినై ఉంటాను. ఫీల్డింగ్ మెడల్ అనేది మా మనసులో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఈ మెడల్ ప్రదానం ద్వారా డ్రెస్సింగ్ రూమ్‌లో ఒక ఆహ్లాదకర వాతావరణం సృష్టించాం. ఫీల్డింగ్ కోచ్‌గా ఈ జ్ఞాపకాలు నా మదిలో ఎప్పటికి నిలిచిపోతాయి. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2024, 2026, ఛాంపియన్స్ ట్రోఫీ 2025, ఆసియా కప్ 2023, 2025 ట్రోఫీలు గెలిచిన భారత జట్టులో నేను భాగమే. ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023, వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్ చేరిన జట్టులో కూడా ఉన్నాను. ఈ ప్రయాణం నాకెన్నో చిరస్మరణీయమైన జ్ఞపకాలను ఇచ్చింది. నాకు ఈ అవకాశం ఇచ్చిన బీసీసీఐకి ప్రత్యేక ధన్యవాదాలు.నాపై నమ్మకం ఉంచి కొనసాగించిన రాహుల్ ద్రవిడ్, గౌతమ్ గంభీర్‌కు కృతజ్ఞతలు. ఈ ఇద్దరితో కలిసి పనిచేయడం గొప్ప అనుభవం. రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, విరాట్ కోహ్లీ, హార్దిక్ పాండ్యా, శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్.. కెప్టెన్లుగా ఉన్న సమయంలో భారత క్రికెట్‌కు నా వంతు సేవ చేయడాన్ని గొప్పగా భావిస్తు న్నా. ఈ ప్రయాణంలో నాతో ఉన్న ప్రతీ ఆటగాడు, కోచ్, సహాయక సిబ్బందిలోని ప్రతీ ఒక్కరికి ధన్యవా దాలు. ఇప్పుడిక ఈ అధ్యాయం ముగిసిపోయింది. నా ప్రయాణం మాత్రం కొనసాగుతోంది.'అని టీ దిలీప్ ఏమోషనల్‌గా రాసుకొచ్చాడు.

# సింధుకు తొమ్మిదో సీడ్



## సాత్విక్, చిరాగ్ జోడికి ఐదో సీడ్

## బ్యాడ్మింటన్ ప్రపంచ ఛాంపియన్‌షిప్స్

**న్యూఢిల్లీ:** భారత అగ్రశ్రేణి షట్లర్, జపాన్ ఓపెన్ విజేత పి.వి సింధుకు రానున్న బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో ఐదో సీడ్ లభించింది. 2022 ఆసియా గేమ్స్ ఛాంపియన్స్ సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జోడికి ఐదో సీడ్ దక్కింది. పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్‌కు 14వ సీడ్, మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ కపిల, తనీశ క్రాస్టోలకు 15వ సీడ్ లభించింది. ఆగస్టు 17 నుంచి 23 వరకు న్యూఢిల్లీ వేదికగా ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్స్ జరుగనున్నాయి. ఆతిథ్య దేశంగా భారత్ నుంచి ప్రతి విభాగంలో ఇద్దరు పోటీపడనున్నారు. ఏప్రిల్ 28 ప్రపంచ ర్యాంకింగ్స్ ప్రకారం షట్లర్లు టోర్నమెంట్‌కు అర్హత సాధించగా.. జులై 28 వరల్డ్ ర్యాంకింగ్స్ ప్రకారం మంగళవారం సీడింగ్ కేటాయించారు. మహిళల, పురుషుల సింగిల్స్‌తో పాటు పురుషుల, మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో కనీసం ఓ భారత షట్లర్‌కు సీడింగ్ లభించింది.ప్రపంచ ఛాంపియన్ షి యుకి (చైనా) పురుషుల సింగిల్స్‌లో టాప్ సీడ్‌గా నిలువగా.. దక్షిణ కొరియా అగ్రషట్లర్ అన్‌సె యంగ్‌కు నం.1 సీడింగ్ కేటాయించారు. మహిళల సింగిల్స్‌లో ప్రపంచ ఛాంపియన్ అకానె యమగూచి (జపాన్) రెండో సీడ్‌గా బరిలోకి దిగనుండగా.. చైనా షట్లర్లు వాంగ్ జి యి, చెన్ యుఫెయ్‌లు వరుసగా 3, 4వ సీడింగ్ సాధించారు. ప్రపంచ ఛాంపియన్‌షిప్స్ డ్రా బుధవారం జరుగనుండగా.. ఈలోపు సీడింగ్ దక్కిన ఆటగాళ్లు ఎవరైనా పోటీ నుంచి తప్పుకుంటే సీడింగ్ ఆర్డర్ మారే అవకాశం ఉంది.




# శంకర్ కుమార్తె అదితి కొత్త చిత్రం 'వన్స్ మోర్'...

ప్రముఖ దర్శకుడు శంకర్ కుమార్తెగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి, నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న అదితి శంకర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న కొత్త చిత్రం 'వన్స్ మోర్'. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఈ రొమాంటిక్ డ్రామా విడుదల తేదీని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. అర్జున్ దాస్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాను ఆగస్టు 28న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురానున్నట్టు వెల్లడించింది. విఘ్నేశ్ శ్రీకాంత్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా విడుదల తేదీ ప్రకటనతో అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మిలియన్ డాలర్ స్టూడియోస్ తమ సోషల్ మీడియా ద్వారా ఈ విషయాన్ని పంచుకుంది. "పండగ రోజు ఇదే. నిరీక్షణకు తెరపడి ప్రేమ మొదలయ్యే చోటు. మా ప్రేమ క్యాలెండర్‌లో ఇష్టమైన తేదీ దొరికింది. 'వన్స్ మోర్' ఆగస్టు 28న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది" అని పోస్ట్ చేసింది. ఈ సినిమాకు పలు ఆకర్షణలు ఉన్నాయి. ముఖ్యంగా, మలయాళంలో 'హృదయం', తెలుగులో 'హాయ్ నాన్న' వంటి చిత్రాలతో చార్ట్‌బస్టర్ ఆల్బమ్స్ అందించి సంచలనం సృష్టించిన ప్రముఖ సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వహాబ్, ఈ సినిమాతో తమిళ చిత్ర పరిశ్రమకు పరిచయం అవుతున్నారు. ఇప్పటికే విడుదలైన కొన్ని పాటలు సంగీత ప్రియులను ఆకట్టుకుంటున్నాయి. అర్జున్ దాస్, అదితి శంకర్ జంటగా నటిస్తున్న ఈ చిత్రంలో మోడల్, నటి సోనా ఒలికల్ ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాకు అరవింద్ విశ్వనాథన్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, నాష్ ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టారు. రాజ్ కమల్ ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. మిలియన్ డాలర్ స్టూడియోస్ పతాకంపై యువరాజ్ గణేశన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హరీశ్ దురైరాజ్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, విజయ్ ఎంపీ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.

## అప్పుడు క్లాప్ అసిస్టెంట్.. ఇప్పుడు అదే హీరోకి ప్రొడ్యూసర్..

# నానిది అసలైన విజయం!




సినీ పరిశ్రమలో ఎవరి జాతకం ఎప్పుడు ఎలా మారుతుందో చెప్పలేం. ఒకప్పుడు క్లాప్ అసిస్టెంట్‌గా పనిచేసిన వ్యక్తి, రెండు దశాబ్దాల తర్వాత అదే హీరోతో సినిమా నిర్మించే స్థాయికి ఎదగడం నిజంగా ఓ అద్భుతం. అలాంటి స్ఫూర్తిదాయక ప్రయాణమే నేచురల్ స్టార్ నానిది. హీరో నితిన్ కథానాయకుడిగా, నాని సమర్పణలో 'అలియాస్ రుక్మిణీ' అనే కొత్త చిత్రం నిన్న హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. 'దండోరా' ఫేమ్ మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా ఓ ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. సుమారు 21 ఏళ్ల క్రితం, 2005లో కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో నితిన్ హీరోగా నటించిన 'అల్లరి బుల్లోడు' సినిమాకు నాని క్లాప్ అసిస్టెంట్‌గా పనిచేశారు. అప్పట్లో నితిన్‌పై చిత్రీకరించిన సన్నివేశాలకు క్లాప్ కొట్టిన నాని, ఇప్పుడు అదే నితిన్ సినిమాకు నిర్మాతగా మారి ముహూర్తపు షాట్‌కు క్లాప్ కొట్టడం విశేషం. ఈ రెండు సందర్భాలకు సంబంధించిన ఫొటోలను పోలుస్తూ.. 'ఇదే కదా అసలైన సక్సెస్' అంటూ అభిమానులు సోషల్ మీడియాలో ప్రశంసలు కురిపిస్తున్నారు. దర్శకుడు కావాలనే లక్ష్యంతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన నాని, లెజెండరీ డైరెక్టర్ బాపు వద్ద 'రాధా గోపాళం' సినిమాకు, ఆ తర్వాత రాఘవేంద్రరావు వద్ద డైరెక్షన్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేశారు. ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా స్వయంకృషితో పైకొచ్చారు. అనుకోకుండా 'అష్టా చమ్మా' చిత్రంతో హీరోగా మారి, ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ, సినిమా సినిమాకు తన నటనను మెరుగుపరుచుకుంటూ ప్రేక్షకుల హృదయాల్లో పక్కింటి కుర్రాడిగా స్థానం సంపాదించారు. ఒకప్పుడు మినిమమ్ గ్యారెంటీ హీరోగా పేరు తెచ్చుకున్న నాని, ఇప్పుడు రూ.100 కోట్ల మార్కెట్ ఉన్న స్టార్‌గా ఎదిగారు. హీరోగానే కాకుండా నిర్మాతగానూ అభిరుచి గల చిత్రాలను నిర్మిస్తున్నారు. ఒకప్పుడు క్లాప్ అసిస్టెంట్‌గా ఉన్న స్థాయి నుంచి, అదే హీరోతో సినిమా నిర్మించే స్థాయికి ఎదగడం ఆయన పట్టుదలకు, కష్టానికి నిదర్శనం. త్వరలో ఆయన మెగాస్టార్ చిరంజీవితోనూ ఓ సినిమా చేయనుండటం ఆయన కెరీర్‌లో మరో మైలురాయిగా నిలవనుంది.



# నా పర్సనల్ లైఫ్ గురించి మీకేం తెలుసు?

## : పుకార్లపై అనుపమ పరమేశ్వరన్ ఘాటు స్పందన

యంగ్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ ఇటీవల సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న సందేశాలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. తమిళ నటుడు ధృవ్ విక్రమ్‌తో ప్రేమాయణం ముగిసిందని, ఆ బ్రేకప్ బాధలోనే ఆవేదనతో కూడిన పోస్టులు పెడుతోందంటూ నెట్టింట పుకార్లు వైరల్ అయ్యాయి. ఈ వార్తలపై తాజాగా ఒక ఇంటర్వ్యూలో స్పందించిన అనుపమ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. "నా అధికారిక సోషల్ మీడియా ఖాతాలో ఏం పోస్ట్ చేయాలనేది పూర్తిగా నా వ్యక్తిగత హక్కు, నా సొంత నిర్ణయం. నా బాధను ఇతరుల ముందు ప్రదర్శించి సానుభూతి పొందాల్సిన అవసరం నాకు లేదు. ఒక సాధారణ మహిళగా జీవితంలో ఎదుర్కొనే మార్పుల గురించే నేను మాట్లాడాను. ఆ మార్పులను సమాజంతో ధైర్యంగా పంచుకోవడం నాకు గర్వంగా అనిపిస్తోంది. నా జీవితం, నా పర్సనల్ లైఫ్ గురించి బయట ఉన్న మీకేం తెలుసు? ఇది నా ఇన్‌స్టాగ్రామ్, నాకు నచ్చినవి నేను పోస్ట్ చేసుకుంటాను. నన్ను ప్రశ్నించడానికి మీరెవరు?" అంటూ ఆమె ఘాటుగా సమాధానమిచ్చింది. మరోవైపు రొటీన్ కథలకు భిన్నమైన ప్రాజెక్టులను ఎంచుకుంటున్న అనుపమ, ప్రస్తుతం 'క్రేజీ కల్యాణం' అనే చిత్రంలో నటిస్తోంది. దర్శకుడు బద్రప్ప సారథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో తరుణ్ భాస్కర్, నరేశ్, అఖిల్ ఉడ్డెమారి కీలక పాత్రలు పోషిస్తున్నారు. పర్సనల్ లైఫ్‌పై వచ్చిన వదంతులకు సూటిగా చెక్ పెట్టిన అనుపమ వ్యాఖ్యలు ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి.

# విశ్రాంతి తీసుకుంటున్న తారక్..

## నాన్ స్టాప్ గా జరుగుతున్న 'డ్రాగన్' షూటింగ్



టాలీవుడ్ అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ భుజానికి గాయమైన సంగతి తెలిసిందే. వైద్యుల సలహా మేరకు ప్రస్తుతం ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు. డాక్టర్ల పర్యవేక్షణలో మెరుగైన చికిత్స అందుతుండగా, మరో రెండు వారాల పాటు ఆయన షూటింగ్‌కు దూరంగానే ఉండే అవకాశం ఉందని సినీ వర్గాలు వెల్లడించాయి. హీరో అందుబాటులో లేనప్పటికీ ఆయన నటిస్తున్న 'డ్రాగన్' చిత్ర బృందం పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా ముందడుగు వేస్తోంది. సమయం వృథా కాకుండా నాన్-స్టాప్ షూటింగ్ కొనసాగిస్తోంది. ప్రస్తుతం ఎన్టీఆర్ లేని సన్నివేశాలను దర్శకుడు ప్రశాంత్ నీల్ చిత్రీకరిస్తున్నట్లు ఇండస్ట్రీ టాక్. ఆయన పూర్తి కోలుకుని సెట్స్‌లో అడుగుపెట్టిన వెంటనే ఆయనకు సంబంధించిన కీలక ఘట్టాలను చిత్రీకరించేలా ప్లాన్ చేస్తున్నారు. కాగా, ఈమధ్య కాలంలో టాలీవుడ్‌లో వరుసగా నటీనటులు గాయపడటం అభిమానులను కలవరపెడుతోంది. ఇటీవల సీనియర్ బాలకృష్ణ, రష్మిక మందన్న, రామ్ చరణ్ కూడా గాయపడిన సంగతి తెలిసిందే.

# జ్యోతిక నాపై నమ్మకం ఉంచింది..

## అందుకే ఆ సాహసం చేశా: సూర్య



స్టార్ హీరో సూర్య తన 'కరుప్పు' సినిమా విడుదల సమయంలో ఎదుర్కొన్న తీవ్ర ఆర్థిక కష్టాల గురించి తాజాగా వెల్లడించారు. సినిమా విడుదలకు చివరి నిమిషంలో అదనపు రుణాలు తీసుకోవాల్సి వచ్చిందని, ఆ క్లిష్ట సమయంలో తన భార్య జ్యోతిక అండగా నిలబడిందని ఆయన తెలిపారు.

ఆర్‌జే బాలాజీ దర్శకత్వంలో త్రిషతో కలిసి సూర్య నటించిన 'కరుప్పు' చిత్రం 2026 మే 14న విడుదల కావాల్సి ఉండగా, కొన్ని ఆర్థిక సమస్యల కారణంగా ఒకరోజు ఆలస్యమైంది. తమిళనాడులో పంపిణీకి సంబంధించిన లావాదేవీలు కొలిక్కి రాకపోవడంతో ఆ రోజు ఉదయం షోలు రద్దయ్యాయి. దీంతో సూర్య స్వయంగా రంగంలోకి దిగి, వ్యక్తిగతంగా భారీ మొత్తం చెల్లించడంతో పాటు అదనపు నిధులు సమకూర్చి మే 15న సినిమాను విడుదల చేశారు. అనేక అడ్డంకులను దాటుకుని విడుదలైన ఈ చిత్రం, బాక్సాఫీస్ వద్ద రూ.300 కోట్లకు పైగా వసూళ్లు సాధించి సంచలన విజయం నమోదు చేసింది.

ఈ నేపథ్యంలో 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సూర్య ఆనాటి పరిస్థితులను గుర్తుచేసుకున్నారు. "ఈ విషయంలో జ్యోతికకు థ్యాంక్స్ చెప్పాలి. అది చాలా పెద్ద ఆర్థిక భారం. చివరి నిమిషంలో నా మీద పడింది. నేను అదనపు రుణాలు తీసుకుంటున్నప్పుడు ఆమె నాపై నమ్మకం ఉంచింది. ఒకవేళ ఏదైనా తేడా వస్తే, కుటుంబంగా మేమంతా కష్టాలు పడాల్సి వచ్చేది. అయినా ఆమె నా నిర్ణయాన్ని నమ్మింది" అని సూర్య వివరించారు. అయితే, జ్యోతిక మాత్రం ఈ ప్రశంసను స్వీకరించలేదు. "ఈ క్రెడిట్ నేను తీసుకోను. ఇదంతా పూర్తిగా ఆయన కృషే. సినిమాను విజయవంతం చేయాలనే ఆయన ఔదార్యం వల్లే ఇది సాధ్యమైంది" అని ఆమె బదులిచ్చారు. ఈ విజయం వెనుక దర్శకుడు ఆర్‌జే బాలాజీ, ఇతర ఫైనాన్షియర్ల కృషి కూడా ఉందని సూర్య పేర్కొన్నారు.

# ఫ్యామిలీ మెలోడీతో వచ్చిన రవితేజ..

## 'ఇరుముడి' నుంచి కొత్త పాట

మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న కొత్త చిత్రం 'ఇరుముడి' నుంచి మేకర్స్ రెండో పాటను విడుదల చేశారు. 'యాలాలలో యాలాలలో' అంటూ సాగే ఈ మెలోడీ సింగిల్‌ను తాజాగా విడుదల చేశారు. కుటుంబ భావోద్వేగాలతో కూడిన ఈ పాట శ్రోతలను ఆకట్టుకుంటోంది.

ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తుండగా, ఈ పాటకు అనంత శ్రీరామ్ సాహిత్యం సమకూర్చారు. ప్రముఖ గాయకులు హేశం అబ్దుల్ వహాబ్, సాధిక కలిసి ఆలపించారు. తెలుగుతో పాటు తమిళంలో కూడా 'మనసు తన్నాలా' పేరుతో ఈ పాటను ఏకకాలంలో విడుదల చేశారు.

'ఇరుముడి' చిత్రంలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. సాయి కుమార్, బేబీ నక్షత్ర, అజయ్ ఘోష్ కీలక పాత్రలలో కనిపించనున్నారు. ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసిన చిత్రబృందం, ఆగస్ట్ 21న ఈ సినిమాను థియేటర్లలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తోంది.




Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613